నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
1
గురువారం డిసెంబర్ 26, 2024



వర్షంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె

నవతెలంగాణ-సంగెం

ఏకశిల పార్కు వద్ద వరంగల్, హనుమకొండ జిల్లాల సమగ్ర శిక్ష ఉద్యోగులు గత 20రోజులుగా చేస్తున్న నిరవధిక సమ్మె వర్షాన్ని సైతం లెక్కచేయకుండా బుధవారం సమ్మెను ఉధతంగా చేపట్టారు. బిక్షాటన చేస్తూ నిరసన తెలియజేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సమగ్ర శిక్ష ఉద్యోగులను విద్యాశాఖలో విలీనం చేసి రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన వ్యక్తం చేస్తూ భిక్షాటన కార్యక్రమాన్ని వర్షంలోనే కొనసాగించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా అధ్యక్షులు దోనికల శ్రీధర్, హనుమకొండ జిల్లా అధ్యక్షులు గౌస్ షఫీ, సమగ్ర శిక్ష ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.



పారిశుధ్య కార్మికులకు బట్టలు పంపిణీ

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ మహానగరపాలక సంస్థ పరిధి 23వ డివిజన్ కొత్తవాడలో బండారి శరత్ కుమార్-రాధిక దంపతుల ఆధ్వర్యంలో బుధవారం పారిశుధ్య కార్మికులకు కొత్త బట్టలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శరత్‌కుమార్ మాట్లాడుతూ తెల్లవారుజామునే పారిశుధ్య కార్మికులు పరిస రాలను పరిశు భ్రం చేసే పనిలో నిమగ్నమవడం గొప్ప విషయం అన్నారు. పారిశుద్ధ కార్మికుల సేవలు వెలకట్టలేవని కొనియాడారు. వారి సేవలను గుర్తించి క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని వారికి బట్టలు పంపిణీ చేసినట్టు తెలిఆపరు. ఈ కార్యక్రమం అనంతరం బండారి శరత్‌కుమార్-రాధిక దంపతులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో 23వ డివిజన్ కాంగ్రెస్ నాయకులు మండల సురేష్, బొల్లు సతీష్, విశ్వసంతోష్, స్థానిక పాస్టర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



పెరియార్ ఆలోచన విధానాన్ని కొనసాగించాలి

నవతెలంగాణ-వర్ధన్నపేట

మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు జక్కి శ్రీకాంత్ ఆధ్వర్యంలో పెరియార్ ఈవీ రామస్వామి వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా పేరియర్ చిత్రపటానికి నివాళులు అర్పించారు. పెరియార్ ద్రావిడ ఉద్యమాన్ని దేశవ్యాప్తంగా నాస్తికత్వాన్ని అలుపెరగని పోరాటం చేసి దక్షిణ భారతదేశంలో ఎస్సీ ఎస్టీ బీసి మైనార్టీలపై కుల విముక్తి కల్పించారన్నారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాదిగ ఐక్య సంక్షేమ సంఘం మిద్దపాక రవీందర్, రాష్ట్ర అధ్యక్షులు జన్ను రాములు, తెలంగాణ అంబేద్కర్ సంఘం జన్ను నరసయ్య, మచ్చ రాజు, టిఎంఆర్పిఎస్ రాష్ట్ర నాయకులు మరుపట్ల అంజయ్య, జాతీయ బీసీ సంక్షేమ సంఘం వర్ధన్నపేట నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మామిండ్ల చెన్నయ్య, తెలంగాణ అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు కంచర్ల మహేష్, కన్వీనర్ జంగిలి భాస్కర్, సంకినేని సుధాకర్, తుళ్ల అనిల్, బంక మాణిక్యరావు, మోహన్, రమేష్, రాజు ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.




ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు గజ్జల రామ్‌కిషన్

నవతెలంగాణ-వరంగల్

ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తున్నామనిటీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు గజ్జల రామ్‌కిషన్ తెలిపారు. బుధవారం టీఎన్జీవోస్ యూనియన్ వరంగల్ జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు గజ్జల రామ్ కిషన్ అధ్యక్షతన టీఎన్జీవోస్ భవన్‌లో నిర్వహించారు.ఈ సందర్భంగా రామ్‌కిషన్ మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం టీఎన్జీవోస్ కృషి చేస్తుందని తెలిపారు. అనంతరం జిల్లా కార్యదర్శి గాజె వేణుగోపాల్ మాట్లాడుతూ టీఎన్జీవోస్ యూనియన్ 75ఏళ్ల చరిత్ర కలిగిన సంఘమని, ఉద్యోగుల హక్కుల కోసం పోరాడే ఏకైక సంఘం టీఎన్జీవోస్ సంఘం అని అన్నారు. సంఘ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా పలు తీర్మానాలు చేశారు. ఉద్యోగుల పెండింగ్ డీఏలను వెంటనే విడుదల చేయాలని, పెండింగ్ బిల్లులను సమస్య పరిష్కరించి, సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని, పిఆర్సిని వెంటనే ప్రకటించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. టీఎన్జీవోస్ యూనియన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి పాలకుర్తి సదానందం, సహాధ్యక్షులు హేమానాయక్, ఉపాధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి, బత్తిని రమాదేవి, సహాయ కార్యదర్శులు జ్యోతి, రజిత, సునీత తదితరులు పాల్గొన్నారు.



పోరాటాలతోనే బహుజనులకు రాజ్యాధికారం

నవతెలంగాణ-కాశిబుగ్గ

కుల వర్గ జమిలి పోరాటాలతోనే బహుజనులకు రాజ్యాధికారం వస్తుందని సిపియుఎస్ఐ పార్టీ, ప్రజాసంఘాల నాయకులు అన్నారు. బుధవారం వరంగల్ నగరంలోని చింతల్ బ్రిడ్జి తెలంగాణ జంక్షన్ వద్ద ఇండియా సంయుక్త రాష్ట్రాల కమ్యూనిస్టు పార్టీ, దళిత బహుజన శ్రామిక విముక్తి 26వ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పార్టీ నాయకులు జన్ను అనిల్ కుమార్, గడ్డం శరత్ మాట్లాడుతూ దేశంలో వేలాది సంవత్సరాలుగా వేళ్ళు చేసుకున్న కులవర్గ వ్యవస్థ అంతం కావాలంటే కులవర్గ జమిలి పోరాటాలే శరణ్యం అన్నారు. బహుజనులకు రాజ్యాధికారం రావాలంటే మనువాద బ్రాహ్మణిజం నశించాలన్నారు. కార్యక్రమంలో దామెర మొగిలి, మనుబోతుల మల్లేష్, పిట్టల రాజమొగిలి, సోమ రామ్మూర్తి, లింగాల ఇమాన్యుల్, బుల్లెట్ వెంకన్న, నేతి లలిత, గడ్డం సరిత, సుధామల్ల అశోక్, డాక్టర్ కేడల ప్రసాద్, నలిగంటి చంద్రమౌళి,ఐత నగేష్ పాల్గొన్నారు.

పిహెచ్‌డి అవార్డు గ్రహీతకు స్నేహితుల సన్మానం

నవతెలంగాణ-వర్ధన్నపేట



వర్ధన్నపేట పట్టణానికి చెందిన చెన్న ప్రవీణ్‌కుమార్ డాక్టరేట్ పట్టా సాధించడంపై స్నేహితులు హర్షం వ్యక్తం చేస్తూ బుధవారం ప్రవీణ్‌కుమార్‌ను ఘనంగా సన్మానించారు. భవిష్యత్తులో తమ మిత్రుడు మరింత ఉన్నత స్థానానికి ఎదగాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులు, అధ్యాపకులు, స్నేహితుల తోడ్పాటుతోనే తాను ఈ స్థాయికి ఎదగానని, తన పి.హెచ్.డి అవార్డును మిత్రులందరికీ అంకితం చేస్తున్నానని ప్రవీణ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తోటకూరి శ్రీధర్, రంజన్ కుమార్, గాయాల సుమన్, చెన్న సురేష్, హేమంత్, ఐత రవి, కొండేటి మధు, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

క్రీస్తు బోధనలు ప్రపంచ శాంతికి మార్గం

చర్చిల్లో ఘనంగా క్రిస్మమస్ వేడుకలు

నవతెలంగాణ-నర్సంపేట



యేసు క్రీస్తు ప్రవచించిన బోధనలు ప్రపంచ శాంతికి మార్గమని చర్చిలలో పాస్టర్‌లు ఉద్బోదించారు. బుధవారం సీఎస్ఐ, బాప్టిస్టు, క్యాథలిక్ తదితర చర్చిలలో క్రిస్మమస్ వేడుకలు నిర్వహించారు. చర్చిలను రంగురంగుల దీపాలు, డెకరేషన్‌తో అలంకరింపజేశారు. యేసు క్రీస్తు పుట్టిన రోజు కేక్ కట్ చేసి క్రైస్తవులు సంబురాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా చర్చిల పాస్టర్‌లు బైబిల్‌లోని కొత్త నిబంధనలోని యేసు క్రీస్తు పుట్టిన ఉధాంతాన్ని, సారాంశాన్ని బోధించారు. యేసు క్రీస్తు మానవాళికి మార్గదర్శకమని ఆయన బోధించిన బైబిల్ ప్రవచనాలు శాంతి, ప్రేమను పెంపొందిస్తాయన్నారు. క్రైస్తవులు క్రీస్తు చూపిన మార్గంలో అనుసరించి ఇతరులకు ఆదర్శంగా నిలువాలని చూచించారు.మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య ఈ వేడుకలకు హాజరై క్రైస్తవులకు క్రిస్మమస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో పాస్టర్ ఈ.పాల్, సెక్రటరీ కాంపెల్లి సురేష్, ట్రెజరర్ మంద అశోక్ జార్జ్, సంఘం పెద్దలు బీర్రు సంజీవ, కోట డేవిడ్, ఎర్ర శ్రీకాంత్, కొమ్ముల నవీన్, మంద ప్రభాకర్, యూత్ సెక్రటరీ కొమ్ముల కర్ణాకర్, సంఘ పెద్దలు జన్ను ప్రభాకర్, స్త్రీల మైత్రీ సెక్రటరీ సరోజనీ, ఆనంద్, ఎలిషమ్మ తదితరులు పాల్గొన్నారు. వల్లబ్ నగర్ మినీ స్టేడియం సమీపంలోని చర్చిలో క్రిస్మమస్ వేడుకల్లో కౌన్సిలర్ జుర్రు రాజు యాదవ్ హాజరై శుభాకాంక్షలు తెలిపారు.



ఘనంగా క్రిస్మస్ వేడుకలు

నవతెలంగాణ-కాశిబుగ్గ

క్రిస్మస్ పండగ సందర్భంగా బుధవారం కాశిబుగ్గ ఏనుమాముల లేబర్‌కాలనీ పైడిపల్లి తదితర చర్చిలలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. 14వ డివిజన్ రెడ్డిపాలెం ప్రాంతానికి చెందిన గణిపాక బాబు క్రిస్మస్ పండగ సందర్భంగా తన కుటుంబ సభ్యులతో కలిసి అతిథి దివ్యాంగుల ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కాశిబుగ్గలోని బేతెస్తె బాప్టిస్ట్ చర్చిలో డాక్టర్ కరుణ్ శ్రావణ్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి వరంగల్ తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ముఖ్య హాజరై క్రైస్తవులకు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్ష కార్యదర్శులు రాజు, పోలేపాక ప్రసాద్ కోశాధికారి సీతయ్య పాల్గొన్నారు.



నల్లబెల్లిలో చర్చిలో క్రిస్మస్ వేడుకలు

నవతెలంగాణ-వర్ధన్నపేట

వర్ధన్నపేట మండలంలోని నల్లబెల్లి గ్రామంలో ఎక్లేషియా పెంతకోస్తూ ప్రార్ధన మందిరం నల్లబెల్లిలో పాస్టర్ సుమన్ ఆధ్వర్యంలో బుధవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మందిరంలో క్రీస్తు జననం గురించి భక్తులకు వివరించారు. ఆలయంలో క్రీస్తు జననంపై నాటికలు ఆటపాటలతో చిన్నారులు అలరించారు. అనంతరం కేక్ కట్ చేసింది స్వీట్ మిఠాయి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు అబ్రహం సునీత, ఏలియా శారమ్మ, రజిత కుమార్, స్వరూప బాబు, కష్ణవేణి దయాకర్, నవ్య జ్యోతి భాస్కర్, విజయ కరుణాకర్, కళ్యాణి అంబేద్కర్, మానస కుమార్, కొమరమ్మ చంద్రయ్య, శోభ గోపాల్, మౌనిక సునీల్, సౌజన్య పూలమ్మ పుల్లయ్య, ఎల్లమ్మ ముత్తమ్మ, యాకయ్య, మనోహర్, చంటి ఉన్నారు.

మానవాళికి క్రీస్తు సందేశాలు అవసరం

క్రిస్మస్ వేడుకల్లో వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు

నవతెలంగాణ-పర్వతగిరి



మానవాళికి క్రీస్తు సందేశాలు ఎంతో అవసరం ఉందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. క్రిస్మస్ పర్వదినం పురస్కరించుకొని పర్వతగిరి మండలంలోని ఏనుగల్లులోని బెరచా బాప్టిస్ట్ చర్చిలో బుధవారం ఏర్పాటు చేసిన క్రిస్మస్ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఏనుగల్లు గ్రామానికి చెందిన జిల్లా కాంగ్రెస్ నాయకురాలు తొర్రి పద్మ-కుమారస్వామి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా ఎమ్మెల్యే పేద క్రైస్తవులకు చీరలను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఏసుక్రీస్తు కరుణ, ప్రేమ, క్షమ, సహనం, దాతృత్వం, త్యాగం ఇవన్నీ తన జీవితం ద్వారా మానవాళికి క్రీస్తు అందించిన మహోన్నత సందేశాలు. తద్వారా, మానవాళిని సత్యపథం వైపు నడిపించేలా ఏసుక్రీస్తు మార్గనిర్దేశం చేశారని అన్నారు. వర్ధన్నపేట నియోజకవర్గవ్యాప్తంగా ఉన్న పాస్టర్ల కుటుంబాలకు తన సొంత నిధులతో సుమారు 700మందికి బట్టల పంపిణీ చేసినట్టు తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని నిరుద్యోగుల కోసం అంబేద్కర్ ఈ క్లాసెస్ అనే ఆప్ యాప్ ద్వారా ఆన్లైన్‌లో విద్యార్థి విద్యార్థులకు కోచింగ్ ఇప్పించామన్నారు. ప్రతి నిరుద్యోగి గొప్ప అవకాశాన్ని సద్వినియోగం పరుచుకోవాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్, చౌటపల్లి పిఎసిఎస్ చైర్మన్ గొర్రె దేవేందర్, మండల మహిళ అధ్యక్షురాలు మాసాని సువర్ణ, నియోజకవర్గం కాంగ్రెస్ నాయకురాలు తొలి పద్మయాదవ్, పాస్టర్ డేవిడ్, మాసాని రవి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

యేసు బోధనలు విశ్వ మానవాళికి మార్గదర్శం

నవతెలంగాణ-వర్ధన్నపేట



పట్టణంలోని చార్లీడౌనీ చర్చిలో బుధవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఎమ్మెల్యే నాగరాజు ముఖ్యఅతిథిగా హాజరై కేక్‌కట్ చేసి స్వీట్లు పంచారు. అనంతరం యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కేఆర్ దిలీప్‌రాజ్ ఆధ్వర్యంలో నియోజకవర్గ వ్యాప్తంగా చర్చిల సంఘస్తులకు దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రిస్మస్ ఒక ప్రాంత పండుగ కాదని, ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటున్న పండుగ అన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న పాస్టర్ల కుటుంబాలకు తన సొంత నిధులతో సుమారు 700 మందికి బట్టల పంపిణీ చేసినట్టు తెలిపారు. యేసు క్రీస్తు బోధనలు విశ్వమానవాళికి మార్గదర్శకం అన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు సుధీర్, రవీందర్, కొండేటి అనిత, వర్ధన్నపేటటౌన్ అధ్యక్షుడు మైస సురేష్, మండల పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పత్రి భానుప్రకాష్, నాయకులు పోశాల వెంకన్న గౌడ్, కష్టారెడ్డి, ప్రభాకర్ గౌడ్, సిల్వేరు శ్రీధర్ తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా మండల గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద క్రిస్టియన్‌లకు బ్లాంకెట్స్ పంపిణీ

నవతెలంగాణ-పర్వతగిరి



మండలంలోని గోపనపల్లి గ్రామంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మిట్ట పల్లి నాగార్జున ఆధ్వర్యంలో గోపనపల్లి చర్చిలో నిరుపేదలకు బ్లాంకెట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బొక్కల ప్రమోద్, దూడల మల్లిఖార్జునస్వామి దేవస్థానం ఛైర్మెన్ బెల్లం రాధిక రాజు, ఎండీ మహబూబ్‌పాషా, బెల్లం కుమారస్వామి, కారింగుల రాము, లోకేష్, గడ్డం రాజశేఖర్, ఆకారపు అన్నయ్య గొల్లపల్లి తిరుపతి, శ్రీధర్, ఆకుల సతీష్, గుండమాల కొమ్మలు, సుధాకర్, మంద రవీందర్, దేవదాస్, జన్ను నర్సయ్య, తుపాకుల ఐలయ్య, లింగయ్య, దోనికెల ఐలయ్య, నాంపల్లి భిక్షపతి, కుమారస్వామి, వర్కాల రాజు పాల్గొన్నారు.

కబ్జాదారుల నుండి ప్రభుత్వ భూములను కాపాడాలి

సీపీఐ(ఎం) ఖిలా వరంగల్, రంగశాయిపేట ఏరియా కార్యదర్శి రత్నమాల

నవతెలంగాణ-కాశిబుగ్గ



రంగశాయిపేట ఏరియాలోని బెస్తం చెరువు ప్రాంతంలోని ప్రభుత్వ భూమిని భూకబ్జాదారుల నుండి కాపాడాలని సీపీఐ(ఎం) ఖిలా వరంగల్ రంగశాయిపేట ఏరియా కార్యదర్శి నలిగంటి రత్నమాల అన్నారు. బుధవారం సీపీఐ(ఎం) నాయకులు బెస్తం చెరువు లక్ష్మీపురం ప్రాంతంలోని ప్రభుత్వ భూములు పరిశీలించారు.ఈ సందర్భంగా ఏరియా కార్యదర్శి రత్నమాల మాట్లాడుతూ ఖిలా వరంగల్ మండలం రంగశాయిపేట ఏరియా పరిధి బెస్తం చెరువు లక్ష్మీపురం ప్రాంతంలో సర్వేనెంబర్ 241లో గల ప్రభుత్వ భూమిని కొందరు భూకబ్జాదారులు రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఆక్రమించుకున్నారని అన్నారు. గతంలో జిల్లా కలెక్టర్ వాకటి కరుణ ఈ భూమిని సందర్శించి ప్రభుత్వ భూమిగా నిర్ధారించి చుట్టూ బౌండరీస్ ఏర్పాటు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. 326 సర్వేనెంబర్‌లో గల భూమి పక్కనే ఉన్న 241సర్వేనెంబర్‌లో రెండు ఎకరాల శిఖం భూమిని తప్పుడు పత్రాలు సృష్టించి కబ్జా చేసి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్న వారిని కఠినంగా శిక్షించాలన్నారు. ఆక్రమణకు గురవుతున్న ప్రభుత్వ భూములపై స్థానిక ఎమ్మార్వో, ఆర్డీవో సర్వే చేయించి ప్రభుత్వ భూమికి హద్దులు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ భూములను పేదలకు 58 జీవో ప్రకారం 50గజాల స్థలాన్ని ఇచ్చి ఇంటి నిర్మాణానికి రూ.5లక్షల ఆర్థిక సహాయాన్ని అందించాలని కోరారు.కార్యక్రమంలో పార్టీ నాయకులు ధర్మారపు సాంబమూర్తి, ఉదయ్, వేణు, రాజు, మల్లయ్య ప్రకాష్, మంజుల, స్వాతి, రజియా, సెమినా, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

చెట్టు కొమ్మ పడి బాటసారికి తీవ్రగాయాలు

ఖమ్మం-వరంగల్ రహదారిపై ఘటన
ఇలాంటి ప్రమాదాలు పునరావృతమవుతున్నా పట్టించుకోని ఆర్‌అండ్‌బీ శాఖ అధికారులు

నవతెలంగాణ-వర్ధన్నపేట



రోడ్డుపై వెళ్తున్న బాటసారికి చెట్టు కొమ్మ విరిగి పడటంతో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం వరంగల్ ఆసుపత్రికి తరలించారు. ఆర్‌అండ్‌బి అధికారుల నిర్లక్ష్యం మూలంగా అనేకమంది ప్రాణాలకే ముప్పు ఏర్పడిందని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. వర్ధన్నపేట మండలం కడారిగూడెం గ్రామానికి చెందిన దోపతి రవీందర్ బుధవారం ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా రోడ్డు పక్కనే చెట్టు కొమ్మ వేలాడుతూ ప్రమాదవశాత్తు మీద పడింది. దీంతో అక్కడే తీవ్ర రక్తస్రావంతో పడిపోయిన రవీందర్‌రెడ్డిని బాటసారులు చికిత్స నిమిత్తం వరంగల్ ఆసుపత్రికి తరలించారు. వరంగల్-ఖమ్మం ప్రధాన రహదారిపై అనేకమంది గాయాల పాలు కావడంతో పాటు పలువురు మృతిచెందిన సంఘటనలు ఉన్నాయి.గతంలో కూడా ఇల్లంద గ్రామానికి చెందిన ఓ వ్యక్తిపై కత్రాల శివారులో ట్రాక్టర్‌పై వెళుతుండగా చెట్టుకూలి పడి అక్కడికక్కడే మృతి చెందాడు. అయినప్పటికీ రోడ్డు భవనాల శాఖ అధికారులు పట్టించుకోకపోవడం గమనార్హం. ఆర్‌అండ్‌బీ శాఖ అధికారులు నిర్లక్ష్యం వల్లే ఇలాంటి ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. జిల్లా ఉన్నతాధికారులు స్పందించి ఖమ్మం-వరంగల్ ప్రధాన రహదారిపై రోడ్డుకిరువైపులా ప్రమాదకరంగా మారిన చెట్లను తొలగించి బాటసారుల ప్రాణాలు కాపాడాలని జిల్లా కలెక్టర్‌ను కోరుతున్నారు.

రవీందర్ రెడ్డికి ఎస్సైగా పదోన్నతి

అభినందించిన పర్వతగిరి పోలీసులు

నవతెలంగాణ-పర్వతగిరి



పర్వతగిరి పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న ఏఎస్ఐ రవీందర్‌రెడ్డి ఇటీవల ఎస్సైగా పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా బుధవారం పర్వతగిరి పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై బి ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బందితో బృందం కలిసి రవీందర్‌రెడ్డిని అభినందించి ఆయనను ఘనంగా సన్మానించారు.

న్యూ ఇయర్ వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలి

వర్ధన్నపేట ఎస్సై బి చందర్

నవతెలంగాణ-వర్ధన్నపేట



కొత్త సంవత్సరం వేడుకలు అంటూ యువత మద్యం సేవించి వాహనాలు నడిపి వారి ప్రాణాల మీదికి ముప్పు తెచ్చుకోవద్దని, యువత తల్లిదండ్రులు, కుటుంబాన్ని ఆలోచించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వర్ధన్నపేట ఎస్సై చందర్ సూచించారు. న్యూ ఇయర్ వేడుకలలో డీజేలకు అనుమతి లేదని, ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం

ఉమ్మడి వరంగల్ జిల్లా అధికార ప్రతినిధిగా వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-పర్వతగిరి



తెలంగాణ ఉద్యమకారుల ఉమ్మడి జిల్లా ఫోరం అధికార ప్రతినిధిగా మండలంలోని తురుకల సోమారం గ్రామానికి చెందిన చల్లా వెంకటేశ్వర్లును ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ నియమించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షులు పోతు జ్యోతిరెడ్డి, వరంగల్ జిల్లా అధ్యక్షులు, ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్ రజనీకాంత్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల సాంబారావు, వర్ధన్నపేట డివిజన్ అధ్యక్షులు, జిల్లా కో ఆర్డినేటర్ సిలువేరు రమేష్, తనతోటి ఉద్యమకారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



టీఎన్జీవోఎస్ వరంగల్ సిటీ అధ్యక్షుడిగా రాజేష్

నవతెలంగాణ-కాశిబుగ్గ

టీఎన్జీవోఎస్ వరంగల్ సిటీ అధ్యక్షుడిగా శంకేసి రాజేష్ నియమితులయ్యారు.ఈ మేరకు బుధవారం నగరంలో జరిగిన టిఎన్‌జిఓఎస్ సమావేశంలో వరంగల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గజ్జల రామ్ కిషన్, గాదే వేణుగోపాల్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో పదవీ అప్పగించిన సంఘం రాష్ట్ర జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. సంఘం అభ్యున్నతికి, ఉద్యోగుల హక్కుల సాధనకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

2

హనుమకొండ

గురువారం | డిసెంబర్ 26, 2024 | www.navatelangana.com

రౌడీ షీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలి

ఎస్సై జక్కుల పరమేష్



నవతెలంగాణ-శాయంపేట

రౌడీషీటర్లు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై జక్కుల పర మేష్ హెచ్చరించారు. మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్లో బుధవారం మండల పరి ధిలోని రౌడీషీటర్లకు ఎస్సై పరమేష్ కౌన్సిలింగ్ ఇచ్చారు. మండలంలో శాంతి భద్రతలకు ఆటంకం కలిగించవద్దని, గొడవలకు, అల్లర్లకు దూరంగా ఉండాలని సూచించారు. సత్ప్రవర్తనతో మెలగాలని అన్నారు. శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరికలు జారీ చేశారు.

మనువాదం మహా ప్రమాదం

రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎం చుక్కయ్య

నవతెలంగాణ-నయీంనగర్



మనువాదం మహా ప్రమాదమని, అన్ని వర్గాల ప్రజలు మనుస్మృతికి వ్యతిరేకంగా లౌకికవాద దృక్పథంతో రాజ్యాంగం కల్పించిన హక్కులకోసం ఐక్యంగా పోరాడాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎం చుక్కయ్య అన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 1927 డిసెంబర్ 25న మనుస్మృతిని దగ్ధం చేసి నేటితో 97సంవత్సరాలు గడిచిపోయాయి. ఈ సందర్భంగా ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రామ్‌నగర్‌లోని కెవిపిఎస్ జిల్లా కార్యాలయంలో బుధవారం భారత రాజ్యాంగ-మనుస్మృతి అనే అంశంపై సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి హాజరైన చుక్కయ్య మాట్లాడుతూ ప్రపంచ మేధావి అయినా అంబేద్కర్ గారు సమాజంలోని అధిక సంఖ్యాకులకు హక్కులు లేకుండా చేసిన మనుస్మృతిని దగ్ధం చేశారని, అంతటి మేధావి ఆగ్రహానికి గురైన ఈ మనుస్మృతి కారణంగా వేలాది సంవత్సరాలుగా శూద్ర కులాలు, అస్పృశ్యులు ఆభరణాలు, ఆస్తి, అధికారం లేకుండా సమాజంలో అవమానాలకు గురవుతూ బతికారని అన్నారు.బ్రాహ్మణ ఆధిపత్యం గల ఈ సమాజంలో శ్రామిక వర్గాలను మేదోపరంగా బానిసలుగా మార్చి వెట్టి చాకిరి చేయిస్తూ ఆ ఫలాలను ఆధిపత్య వర్గాల వారు అనుభవిస్తూ ఆనందించారని అన్నారు. మనుస్మృతిని అంతం చేసినప్పుడే సమాజంలో వివక్షతలు అన్ని అంతరించి పోతాయన్నారు. లౌకికవాద దక్పథంతో రాజ్యాంగం కల్పించిన హక్కులకోసం ఐక్యంగా పోరాడాలని కృషి చేస్తున్న కెవిపిఎస్ హనుమకొండ జిల్లా కమిటీకి రైతు సంఘం అండగా ఉంటుందని భరోసనిచ్చారు. అనంతరం కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి మంద సంపత్ మాట్లాడుతూ వేల సంవత్సరాలుగా బానిసలుగా మార్చి సమాజంలోని అధిక భాగం జనాభాకు అనేక హక్కులు లేకుండా చేసిన మనుస్మృతిని అంబేద్కర్ దగ్ధం చేశారని, కానీ నేడు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అదే మనస్మృతిని భారత రాజ్యాంగంగా ఈ దేశంలో అమలు చేస్తామని అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని మారుస్తామని తీవ్రంగా ప్రయత్నాలు చేస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. రాబోవు కాలంలో భారత రాజ్యాంగాన్ని కాపాడుకునేందుకు, రాజ్యాంగ రక్షణకు మనుస్మృతిని మట్టు పెట్టడమే పరిష్కారమని అందుకు అన్ని వర్గాల ప్రజలు మేధావులు కెవిపిఎస్ చేస్తున్న పోరాటానికి మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు ఓరుగంటి సాంబయ్య, మత్స్య కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గొడుగు వెంకట్, సిఐటియు జిల్లా నాయకులు కారు ఉపేందర్, కెవిపిఎస్ జిల్లా మాజీ అధ్యక్షులు జన్ను సాంబయ్య, ఉమాకర్, మధుకర్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఏసుక్రీస్తు బాటలో ప్రతి ఒక్కరూ నడవావాలి

ఏసుప్రభు జననానికి గుర్తుగా క్రిస్మస్ వేడుకలు

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

నవతెలంగాణ-శాయంపేట



ఏసుక్రీస్తు బాటలో ప్రతి ఒక్కరూ నడవావాలని, ఏసుక్రీస్తు జననానికి గుర్తుగా క్రైస్తవులు క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించుకుంటారని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మండల కేంద్రంలోని సిఎస్ఐ, పెంతేకోస్త్ క్రైస్తవ మందిరాలలో బుధవారం జరుపుకున్న క్రిస్మస్ వేడుకలకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే జిఎస్ఆర్ పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని, నిరుపేదలను ఆదరించడానికి ఏసుక్రీస్తు బాటలో ప్రతి ఒక్కరూ నడవాలని అన్నారు. కోట్లాదిమంది క్రైస్తవులు జరుపుకునే మతపరమైన సాంస్కృతిక పండుగ క్రిస్మస్ అని అన్నారు. క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయా క్రైస్తవ మందిరాల పాస్టర్లు అనిల్, రవిపాల్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి, మజీ ఎంపీపీ బాసాని చంద్రప్రకాష్, మాజీ సర్పంచ్ కందగట్ల రవి, పరకాల ఏఎంసి వైస్ చైర్మన్ మారేపల్లి రవీందర్, మాజీ చైర్మన్ పోలపల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి చల్లా చక్రపాణి, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు మారపల్లి రఘువర్మ, నాయకులు చిందం రవి, దుబాసి కృష్ణమూర్తి, రంగు బాబు, ధైనంపల్లి బాబు, రవిపాల్, కట్టయ్య, నిమ్మల రమేష్ పాల్గొన్నారు.

విద్యార్థుల పొట్ట కొడుతున్న యూనివర్సిటీ అధికారులు

భోజనం అయిపోవడంతో తిరిగి వెళ్లిపోయిన

100 మంది విద్యార్థులు

ఎస్ఎఫ్ఐ హనుమకొండ

జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



కాకతీయ యూనివర్సిటీలోని బాయ్స్ కామన్‌మెస్‌లో సుమారు రాత్రి 8:25 నిమిషాలకే భోజనం అయిపోయిందని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్ అన్నారు. కామన్‌మెస్‌లో భోజనం అయిపోవడంతో నిరసిస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కామన్‌మెస్‌లో ఖాళీ డబ్బాలు పట్టుకొని యునివర్సిటీ అధికారులకు వ్యతిరేక నినాదాలు చేస్తూ కామన్ మెస్ ముందు వంటా వార్పు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 15 రోజుల నుండి యూనివర్సిటీలో ఇదే పరిస్థితి జరుగుతుందన్నారు. ఈ విషయంపై గతంలో యూనివర్సిటీ వీసీ రిజిస్టర్ డైరెక్టర్ కేర్ టేకర్‌కు చెప్పిన పట్టించుకోలేదన్నారు.దాదాపు 100 మంది విద్యార్థులు భోజనం అయిపోవడంతో బయటికి వెళ్లి సొంత డబ్బులు పెట్టి అన్నం తిన్నారని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థుల సొమ్ము మొత్తం యూనివర్సిటీ అధికారులు తింటూ విద్యార్థులకు భోజనం పెట్టడం లేదన్నారు. దీనికి కారణమైన అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు బొట్ల మనోహర్, ఎస్ఎస్‌యు జిల్లా అధ్యక్షులు సాయికుమార్, ఎంఎస్ఎఫ్ కేయూ అధ్యక్షులు కుమ్మరి శ్రీనాథ్, ఎస్ఎఫ్ఐ కాకతీయ యూనివర్సిటీ సహాయ కార్యదర్శి బీరెడ్డి జశ్వంత్, విద్యార్థులు అజయ్, పవన్‌కళ్యాణ్, కార్తీక్, సందీప్, రాజ్‌కుమార్, రాకేష్, వినోద్, అభిషేక్ పవన్ తదితరులు పాల్గొన్నారు.

అమీత్‌షాను వెంటనే అరెస్టు చేయాలి

డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్

మనుధర్మ శాస్త్ర పత్రుల దహనం

నవతెలంగాణ-హసన్‌పర్తి



కులాన్ని కూకటి వేళ్లతో పెకిలిద్దామని డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్ అన్నారు. బుధవారం హసన్‌పర్తి మండలం దేవన్నపేట గ్రామంలో అంబేడ్కర్ విగ్రహం వద్ద డిబిఎఫ్ ఆధ్వర్యంలో మనుధర్మ శాస్త్రాన్ని దహనం చేశారు. ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ 1927 లోనే మను అధర్మ శాస్త్రాన్ని దహనం చేశాడని, నాటి నుండి నేటి వరకు డిసెంబరు 25న దేశంలో ఉన్న అంబేద్కర్‌వాధులు, సామాజికశక్తులు మను ధర్మ స్మృతిని దహనం చేయడం జరుగుతుందని తెలిపారు. ఏ దేశంలో లేని కులవ్యవస్థ మన దేశంలో పెట్రేగిపోతుందని, కుల వ్యవస్థను కూకటివెళ్లతో పెకిలేయ్యాలని, మను వాధుల చెర నుండి భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవాలని, నిండు పార్లమెంటులో అంబేద్కర్‌ను అవమానకర మాటలు మాట్లాడిన కేంద్ర హెూం శాఖ మంత్రి అమీత్‌షాను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డిబిఎఫ్ జిల్లా కార్యదర్శి చుంచు నరేష్ డిబిఎఫ్ నాయకులు చుంచు కష్ణ, సుందరయ్య, ప్రవీణ్,నందిపాక సంపత్, రమేష్,చంటి,రాజయ్య శ్రీనివాస్ పాల్గొన్నారు.

గుట్కా ప్యాకెట్లు సీజ్

ఒకరిపై కేసు నమోదు

నవతెలంగాణ-శాయంపేట



ప్రభుత్వ నిషేధిత గుట్కా ప్యాకెట్లను విక్రయిస్తున్నాడని పక్కా సమాచారం మేరకు దాడులు జరపగా రూ. 22,500 విలువ గల గుట్కా ప్యాకెట్లు లభ్యం కాగా వాటిని సీజ్ చేసి, కిరాణా షాపు యజమానిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై జక్కుల పరమేష్ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం... మండలంలోని వసంతాపూర్ గ్రామంలో కోసరి గోపాల్ తన కిరాణా షాపులో ప్రభుత్వ నిషేధిత గుట్కా ప్యాకెట్లు అమ్ముచున్నాడనే పక్కా సమాచారం మేరకు బుధవారం పోలీసులు వెళ్ళగా, పోలీసులను చూసి గోపాల్ పారిపోతుండగా అతనిని పట్టుకొని కిరాణా షాపుల్లో దాచి ఉంచిన గుట్కా ప్యాకెట్లను స్వాధీనం చేసుకుని సీజ్ చేసి అతనిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. ప్రభుత్వ నిషేధిత గుట్కా ప్యాకెట్లు అమ్మకాలు నిషేధమని తెలిపారు. ఈ దాడులలో ఏఎస్సై కుమారస్వామి, సిబ్బంది సాగర్, ఖలీద్ పాల్గొన్నారు.



కర్ణాటకలో ఆర్ట్స్ కళాశాల ఎన్‌సిసి విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-సుబేదారి

ఇటీవల కర్ణాటక రాష్ట్రం బెల్గామ్ జిల్లాలో నిర్వహించిన జాతీయస్థాయి ఎన్‌సిసి కాడెట్స్ ట్రెకింగ్ క్యాంపులో యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల నుంచి ముగ్గురు ఎన్‌సిసి ఎయిర్ వింగ్ కాడెట్స్ అనిల్ కుమార్, నవీన్ మహేష్ ప్రతిభ కనబరిచి మొదటి బహుమతి పొందారు. వారిని బుధవారం కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్ జ్యోతి అభినందించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్‌సిసి వల్ల అనేక ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని, దానితో పాటు మంచి క్రమశిక్షణ, సామాజిక బాధ్యతను పెంపొందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పుల్ల రమేష్, కళాశాల ఎయిర్ వింగ్ ఎన్ సి సి అధికారి ఫ్లైయింగ్ ఆఫీసర్ డాక్టర్ బి ప్రసాద్ పాల్గొన్నారు.



విద్యార్థి కుటుంబానికి న్యాయం చేయాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద నరేష్

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

యూనివర్సిటీ రోడ్ డబ్బాల దగ్గర ఏకశిల ప్రైవేటు జూనియర్ కళాశాలలో కళాశాల యజమాన్యం వేధింపుల వలన మృతి చెందిన విద్యార్థి కుటుంబానికి న్యాయం చేయాలని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్ డిమాండ్ చేశారు. బుధవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కళాశాల ముందు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా మంద శ్రీకాంత్ మాట్లాడుతూ కళాశాల యజమాన్యం ఒత్తిడి వలనే విద్యార్థి ఉరివేసుకొని కళాశాలలో చనిపోయిందన్నారు. అనుమతు లేకుండా నడిపిస్తున్న కళాశాలలో ఇలాంటి సంఘటన జరగడం దారుణమన్నారు. ఈ విషయంపై వెంటనే జిల్లా కలెక్టర్ స్పందించి విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. లేకుంటే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి బీరెడ్డి జశ్వంత్, అజయ్ గణేష్, సందీప్, సాయికుమార్, వినయ్ మధు తదితరులు పాల్గొన్నారు.



రాష్ట్రపతిని కలిసిన కిరణ్మయి

నవతెలంగాణ-సుబేదారి

భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్మును విధి నిర్వహణలో కలువడం ఎంతో ఆనందంగా ఉందని తెలంగాణ గెజిటెడ్ అధికారుల కేంద్ర సంఘం ఆఫీస్ సెక్రటరీ ఈవి కిరణ్మయి అన్నారు. ఐఅండ్‌పి ఆర్ నుంచి పిఆర్ఓ కిరణ్మయి ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి టిజిఓ కేంద్ర కమిటీకి ఆఫీస్ సెక్రటరీగా ఎన్నికై హైదరాబాద్ బొల్లారం రాష్ట్రపతి నిలయంలో రాష్ట్రపతిని కలవడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు.



శాయంపేట ఎస్సైకి సన్మానం

నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట ఎస్సైగా జక్కుల పరమేష్ ఇటీవల ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. బుధవారం హ్యూమన్ రైట్స్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్, కాంగ్రెస్ ఎస్టి సెల్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ బానోతు దేవేందర్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. స్వీట్లు తినిపించి అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పరకాల ఏఎంసి వైస్ చైర్మన్ మారేపల్లి రవీందర్, మాజీ జడ్పిటిసి చల్లా చక్రపాణి, మాజీ సర్పంచ్ అబ్బు ప్రకాశ్ రెడ్డి, నాయకులు కర్ణాకర్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో...

శాయంపేట ఎస్సై జక్కుల పరమేష్‌ను మాజీ ఉపసర్పంచ్ ధైనంపల్లి సుమన్ మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందించి అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ కుసుమ శరత్, మాజీ ఎంపిటిసి గడిపే విజయ విజయ్ కుమార్, యూత్ అధ్యక్షులు మారపల్లి మోహన్, గ్రామ శాఖ అధ్యక్షులు గాజే రాజేందర్, నాయకులు ధైనంపల్లి కరణ్ బాబు పాల్గొన్నారు.

మహిళపై అత్యాచారయత్నం చేసిన వ్యక్తిపై కేసు నమోదు

నవతెలంగాణ-కమలాపూర్

మహిళపై అత్యాచారయత్నం చేసిన మేకల కనకయ్యపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై వీరభద్రరావు తెలిపారు. బుధవారం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మంగళవారం రాత్రి 10గంటలకు గుండేడు గ్రామానికి చెందిన మహిళ ఒంటరిగా ఇంటికి వెళుతుండగా మధ్యలో ఇదే గ్రామానికి చెందిన మేకల కనకయ్య మహిళ చేయి పట్టుకుని ప్రభుత్వ పాఠశాలలోకి బలవంతంగా లాక్కొని వెళుతుండగా, మహిళ గట్టిగా కేకలు వేయగా అటుగా వెళుతున్న వారు అక్కడికి వచ్చేసరికి నిందితుడైన కనకయ్య అక్కడి నుండి పారిపోయినట్లు తెలిపారు. ఈ సంఘటనను బాధితురాలి అన్న జక్కుల విజేందర్ ఫిర్యాదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

అమిత్‌షా చిత్రపటాల దహనం

నవతెలంగాణ ఆత్మకూరు

మనుధర్మ శాస్త్రాన్ని ప్రాచీన రాజ్యాంగంగా మళ్లీ తీసుకువచ్చే కుట్రలు జరుగుతున్నాయని,దీనికి కేంద్రమంత్రి అమిత్ షా వ్యాఖ్యలే నిదర్శనమని డిబీఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాదాసి సురేష్ అన్నారు. బుధవారం ఆత్మ కూరు మండ లంలోని అక్కంపేట, నాగయ్య పల్లె గ్రామా లలో మన ధర్మ శాస్త్ర ప్రతులతో పాటు అమిత్ షా చిత్రపటాలను దహనం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్ షాను కేంద్ర మంత్రి పదవి నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉందని గుర్తు చేశారు. ప్రజాస్వామికవాదులు, అంబేద్కర్ వాదులు, సామాజిక ఉద్యమకారులతో పాటు పౌర సమాజం సంఘటితమై బీజేపి కుట్రలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డిబీఎఫ్ నాయకులు మాదాసి శ్రీనివాస్,జినుక అశోక్, మాదాసి సురేందర్, గిన్నారపు శ్రీకాంత్,గిన్నారపు ప్రసంగి, మాదాసి సుదర్శన్,సార మల్లయ్య, గిన్నారపు మైబు, మాదాసి సుధాకర్, మాదాసి నవీన్, మాదాసి రాజు, సిలువేరు సారయ్య,సిలివేరు సమ్మయ్య, కొమ్ము మల్లయ్య పాల్గొన్నారు.





వర్షంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల బిక్షాటన

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు పరిష్కారించాలనే డిమాండ్‌తో చేపట్టిన సమ్మె బుధవారం నాటికి 20వ రోజుకు చేరుకుంది. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా సమగ్ర శిక్ష ఉద్యోగులు ఆందోళన నిర్వహిస్తూ భిక్షాటన చేశారు. దీక్షను ఆల్ ఇండియా గ్రామీణ పోస్టల్ ఉద్యోగుల సంఘం జాతీయ అధ్యక్షులు వెంకటేశ్వర్లు సందర్శించి ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం తక్షణం నెరవేర్చాలని డిమాండ్ చేశారు. సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులకు తక్షణం పే స్కేల్ ప్రభుత్వం అమలు చేయాలని టిపిటిఎఫ్ 26న ఇందిరాపార్కు వద్ద దర్నా నిర్వహించనుందని అ సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నన్నెబోయిన తిరుపతి దీక్షా శిబిరాన్ని సందర్శించి చలో హైద్రాబాదుకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో హన్మకొండ, వరంగల్ జిల్లాల సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ఎండి షఫీ, డి శ్రీధర్, స్వాతి, జ్యోతి, రఘు, ఉపేందర్, కే, క్రాంతి కుమార్, రాధికా, సమగ్రశిక్షా కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అసోసియేషన్, టిసిఆర్పిఎ రాష్ట్రబాద్యులు మొగిలిచెర్ల శ్రీనివాస్, శ్రీకాంత్, పబ్బు రాజు, సాయి తదితరులు పాల్గొన్నారు.



శాంతి సహనం కరుణ కలిగి ఉండాలి

ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

నవతెలంగాణ-ఐనవోలు

శాంతి, సహనం, కరుణ ప్రతి ఒక్కరు కలిగి ఉండాలని ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు అన్నారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా ఐనవోలు మండల కేంద్రంలోని రోమన్ క్యాథలిక్ చర్చిలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కట్ చేసి క్రైస్తవ సోదర సోదీమణులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు మార్పు కోరుకోవడంతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని,ఎమ్మెల్యే హెూదాలో క్రైస్తవ సోదర సోదరీమణుల మధ్య వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు.వర్ధన్నపేట నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న పాస్టర్ల కుటుంబాలకు నా సొంత నిధులతో సుమారు 700 మందికి బట్టల పంపిణీ చేశానన్నారు..శాంతి సహనం కరుణ ప్రతి ఒక్కరూ కలిగి ఉండాలని బోధించిన జీసస్ మాటలు సదా అనుసరించాల్సిన మార్గం అన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సమ్మెట మహేందర్ గౌడ్, మండల మహిళా అధ్యక్షురాలు ఇల్లందుల ఎలీషా, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి సుధీర్ గౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు బరిగేల భాస్కర్, కొండేటి దిలీప్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పోలేపల్లి బుచ్చిరెడ్డి, జన్నపురెడ్డి రుగ్వేద్ రెడ్డి, రాయపురం సాంబయ్య, బొల్లెపలి మధు, సంపత్ గౌడ్, ఎస్సీ నాయకులు కొత్తూరు సునీల్, బరిగేల కుమారస్వామి, మండల గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు, చర్చ్ పాస్టర్ దైవజనులు పాల్గొన్నారు.



మినిమం వెజ్‌బోర్డ్ అడ్వైజరీ మెంబర్‌కు సన్మానం

నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ బాసాని చంద్రప్రకాష్ తెలంగాణ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి సభ్యులుగా ఇటీవల నియమించబడ్డారు. బుధవారం వరంగల్ మాజీ కార్పొరేటర్ బాసాని శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కందగట్ల రవి, గ్రామ పెద్దలు బాసాని లక్ష్మీనారాయణ, సామల రవీందర్, పరిమళ్ళ కుమారస్వామి పాల్గొన్నారు.



అయ్యప్ప స్వామికి పంచామృత అభిషేకాలు

నవతెలంగాణ-శాయంపేట

మండల కేంద్రంలోని మత్స్యగిరి స్వామి ఆలయంలో అయ్యప్పస్వామి మండల పూజను పురస్కరించుకొని బుధవారం ఆలయ అర్చకులు ఆరుట్ల కృష్ణమాచార్యులు అయ్యప్పస్వామి పంచలోహ విగ్రహానికి పంచామృత అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ సామల బిక్షపతి, అయ్యప్ప స్వాములు దిడ్డి రమేష్, బొల్లపల్లి సదానందం, మార్త సుమన్, గట్టు కిషన్, గోరంట్ల ప్రశాంత్, కందగట్ల రమేష్, బాసాని మల్లికార్జున్, బాలకష్ణ, లోకలబోయిన కుమారస్వామి, రవి, మాధవ్, చంటి, శ్రీకాంత్, హరిబాబు పాల్గొన్నారు.



భవానీనగర్ చర్చిలో క్రిస్మస్ వేడుకలు

హాజరైన రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

పశ్చిమ నియోజకవర్గం కాజీపేట్ మండలం 47వ డివిజన్ డీజిల్ కాలనీ భవానినగర్‌లో ఇమ్మానియేల్ ప్రేయర్ గాస్పల్ చర్చ్ పాస్టర్ శ్రవణ్‌కుమార్ వరకుమారి ఆవరణంలో బుధవారం ఘనంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఏసుక్రీస్తు లోక రక్షకుడని, మోక్షానికి ఏకైక మార్గమని దైవజనులు ప్రబోధించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి హాజరై మాట్లాడారు. ఈ నాటి యువత మద్యపానానికి బానిసలై జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని ఫేస్ బుక్,వాట్సప్,ట్విట్టర్‌లను వాడడం మాని బాధ్యత కలిగిన పౌరులుగా భక్తులుగా తయారవ్వాలని సూచించారు. క్రిస్మస్ పండగ పండగ ప్రేమను శాంతిని పంచుతుందని, ప్రతి ఒక్కరూ మందిరానికి వచ్చి శాంతితో బ్రతకాలని క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియపరచారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ చించు చంద్రయ్య, మాజీ కార్పొరేటర్ తొట్ల రాజుయాదవ్, 47 డివిజన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు కాంటెస్ట్ కార్పొరేటర్ సందెల విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక మోసాలకు పాల్పడిన వ్యక్తి అరెస్ట్ : సీఐ డి నరేష్‌కుమార్



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

ఆర్థిక మోసాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ నరేష్ కుమార్ తెలిపారు. భూపాలపల్లి పోలిస్‌స్టేషన్ పరిధిలో వెంకటేశ్వర కాలనీలో ఫ్లాట్ ఇప్పిస్తానని డబ్బులు తీసుకొని ఆర్థిక మోసాలకు పాల్పడిన వ్యక్తి అల్లూరి కుమార్‌ను బుధవారం అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు సీఐ తెలిపారు. వరంగల్ కొత్తవాడకు చెందిన అయిత లీల నుండి రూ.25 లక్షలు తీసుకొని ఫ్లాట్ ఇప్పిస్తానని ఇవ్వకుండా మోసం చేశాడు బాధితురాలి ఫిర్యాదు మేరకు అల్లూరి కుమార్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలిస్తున్నామని, ఎవరైనా అమాయక ప్రజలను మోసం చేస్తూ ఫ్లాట్లు ఇప్పిస్తామని, ఇతర కారణాల వల్ల మోసం చేసినా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ తెలిపారు.

మంత్రి సీతక్కకు ఫొటో గిఫ్ట్ బహూకరణ

మల్లంపల్లి మండల సాధన సమితి నాయకులు



నవతెలంగాణ- ములుగు

మల్లంపల్లి మండలాన్ని ఏర్పాటు చేసినందుకుగాను మల్లంపల్లి మండల సాధన సమితి నాయకులు రాష్ట్ర పంచాయితీరాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్కకు సమ్మక్క సారక్కతో కూడిన సీతక్క జ్ఞాపికను బుధవారం అందచేశారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ త్వరలో మల్లంపల్లి మండల పాలన పరమైన కార్యాలయాలు ఏర్పడబోతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మల్లంపల్లి మండల సాధన సమితి నాయకులు పాల్గొన్నారు.



ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలి

- మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణరెడ్డి

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

ఏసుక్రీస్తు ఆశీస్సులతో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి అన్నారు. బుధవారం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధి 3వవార్డు శాంతినగర్‌లోని సుభాష్ కాలనీ లోని బెతిస్తా ఇవాంజెలికల్ మినిస్ట్రీస్ ప్రార్థన మందిరంలో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేకు కట్ చేసి క్రైస్తవులకు శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ... క్రైస్తవ సోదరీ, సోదరులందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ సెగ్గం వెంకటరాణిసిద్ధు, పట్టణ అధ్యక్షుడు కటకం జనార్దన్, మున్సిపల్ వైస్ చైర్మన్ హరీష్‌రెడ్డి, ఫ్లోర్ లీడర్ నూనె రాజు, కౌన్సిలర్స్ జక్కం రవి, ముంజంపల్లి మురళి, పట్టణ ప్రధాన కార్యదర్శి బి బి చారి, సీనియర్ నాయకులు నాగుల దేవేందర్ రెడ్డి, కోడిగుడ్ల రాములు,పింగిలి రవీందర్ రెడ్డి, వార్డు అధ్యక్షుడు వెన్నంపల్లి కృష్ణమూర్తి, తిరుపతి, గండ్ర యువసేన నాయకులు శ్రీకాంత్, యూత్ నాయకులు ఆకుదారి మనోహర్,బానోత్ మహేష్, భూక్యా హరీష్,శ్రీరామ్, తదితరులు పాల్గొన్నారు.

ఏసు జీవితం మానవాళికి ఆదర్శం

- పాస్టేట్ కమిటీ కమిటీ చైర్మన్ కనక రత్నం

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



పాపులను సైతం ప్రేమించిన ఏసు బోధలు ప్రపంచ మానవాళికి అను సరణీయమని సిఎస్ఐ ఫాస్ట్రేట్ కమిటీ చైర్మన్ ఎం కనకరత్నం అన్నారు. బుధవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో సిఎస్ఐ చర్చిలో క్రిస్మస్ వేడుకలు కేక్ కట్ చేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందరేగా రెవరెండ్ కనుక రత్నం మాట్లాడుతూ.. ఏసుప్రభువు శాంతి కోసం పరితపించిన వా డని, ప్రేమతత్వంతో అంత కలిసిమెలిసి ఉండాలని ఆయన జీవితం ప్రపంచ మానవాళికి ఆదర్శనీయమని కొనియాడారు. ఏసు చూపిన మార్గంలో అం దరూ నడవాలని హితబోధ చేశారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. సంఘం సెక్రటరీ దుప్పటి మొగిలి, ట్రెజరర్ ఎం రవికుమార్, స్టీవార్డ్ ఇమ్మానియేల్, స్త్రీల మైత్రి సెక్రెటరీ ఎం సంకీర్తన, కమిటీ సభ్యులు,సంఘస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

నవతెలంగాణ-గణపురం



మండలంలోని పలు గ్రామాల్లో ఉన్న వివిధ చర్చిలలో క్రిస్మస్ వేడుకలను బుధవారం ఘనంగా జరుపుకున్నారు. ఏసు తన జీవితాన్ని సర్వమా నవుల శ్రేయస్సు కోసం అర్పించిన శాంతి దూత అన్నారు. ఆయన సందేశాలు ప్రేమ, క్షమ, త్యాగానికి ప్రతీక. సమాజంలో శాంతి, సామరస్యాన్ని నెలకొల్ప డంలో ప్రతి ఒక్కరూ ఏసు మార్గదర్శకత్వాన్ని పాటించాలని అన్నారు.

రాపెల్లికోట, బెగ్లూర్‌లో క్రిస్మస్ వేడుకలు

నవతెలంగాణ-మహాదేవపూర్



మహాదేవపూర్ మండలం రాపెల్లికోట, బెగ్లూర్ గ్రామాల్లో ఏసు ప్రేమిం చుచున్నాడు ప్రార్థనా మందిరాల్లో పాస్టర్స్ జోసఫ్, ప్రకాష్, సురేష్ వారి ఆధ్వర్యంలో బుధవారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాస్ట ర్లు క్రిస్మస్ సందేశం అందించారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు చేసు కున్నారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ప్రత్యేక ప్రార్థనలు చేసి అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. మాజీ జెడ్పీటీసీ గుడాల అరుణ- శ్రీనివాస్, మంత్రి రాజు. వివిధ గ్రామాల పాస్టర్లు, గ్రామ పెద్దలు రెండు గ్రామాల సంఘ పెద్దలు, ప్రేయర్ టీం సభ్యులు పాల్గొన్నారు.

మహదేవపూర్‌లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

నవతెలంగాణ-మహదేవపూర్



మహాదేవపూర్ మండలంలోని సూరారం, బెగులూరు, మహదేవపూర్ కాళేశ్వరం, ఎనకపల్లి, ఎడపల్లి, బ్రాహ్మణపల్లి, ఎస్సీ కాలనీ, అంబటిపల్లి పె ద్దంపేట ఇతర గ్రామాల్లో బుధవారం ఘనంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహిం చారు. పాస్టర్లు ఏసుక్రీస్తు బోధనలు వినిపించారు. మాజీ ఎంపీపీ రాణి బా య్, మాజీ జెడ్పీటీసీ గుడాల అరుణ శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షు లు కోట, ఆయా గ్రామాలలో పాస్టర్ల ఆధ్వర్యంలో వారి చర్చిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. పాస్టర్లు రాజయ్య, ఆదామ్, దయాకర్ లూకా శాంతకుమార్, సురేష్, ప్రకాష్ ఏసు సందేశాన్ని వినిపించారు

ఏసుక్రీస్తు అందరివాడు

- కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్

నవతెలంగాణ-టేకుమట్ల



ఏసుక్రీస్తు అందరివాడని, ఆయన అనుగ్రహం ఎల్లప్పుడూ ప్రజలపై ఉండాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్‌గౌడ్ అ న్నారు. మండలంలోని, కుందనపల్లి,టేకుమట్ల గ్రామాల్లో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో సతీష్‌గౌడ్ కాంగ్రెస్ నాయకులతో కలిసి పాల్గొన్నారు. అనంతరం కుందన పల్లి చర్చి ఫాస్టర్ నాయకులతో కలిసి సతీష్‌గౌడ్ నూతన క్యాలెండర్ ఆవిష్కరించారు. అనంతరం వెలిశాల గ్రామంలో ఏర్పాటు చేసిన క్రిస్మస్ వేడుకల్లో రాష్ట్ర కాంగ్రెస్ అధికార ప్రతినిధి గాజర్ల అశోక్ గౌడ్‌తో కలిసి పాల్గొన్నారు. ఏసు అనుగ్రహం అందరిపై ఉండాలన్నారు. క్రైస్తవ మత పెద్దలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం క్రైస్తవ సోదరులు సతీష్ గౌడ్ ని, నాయకులను సత్కరించారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా మాజీ అధ్యక్షుడు బండ శ్రీకాంత్,కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు బండి రవీందర్, పొన్నం సాంబయ్య కోశాధికారి శాస్త్రాల కిరణ్, నాయకులు వంగ నరేష్, స్వామిరావు, పంజాల రవి, పోల్సా ని దేవేందర్రావు, శ్రీనివాసరావు, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

కొత్త సంవత్సరంలో కిషన్‌రావుపల్లి అడవిలో రోడ్డు నిర్మాణం

- రాష్ట్ర ఐటీశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు





నవతెలంగాణ-మల్హర్‌రావు

2025 నూతన సంవత్సరంలో మండలంలోని కిషన్ రావుపల్లి అడవి నుంచి భూపాలపల్లి జిల్లా కేంద్రం వరకు అడవీమార్గంలో తారు రోడ్డు నిర్మాణ పనులు చేపట్టనున్నట్లుగా రాష్ట్ర ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. బుధవారం మండలంలోని పలు కార్యక్రమాల్లో పాల్గొని మల్లారంలోని శ్రీవెంకటేశ్వర ఇండస్ట్రీట్, పెద్దతూండ్ల ఎరువుల, పురుగు మందుల దుకాణాన్ని ప్రారంభించి మాట్లాడారు. కిషన్‌రావుపల్లి అడవి ప్రాంతం మీదుగా 8 కిలోమీటర్ల ఫారెస్ట్‌లో అటవీశాఖ అనుమతులు వచ్చాయని కొత్త సంవత్సరంలో రోడ్డు నిర్మాణం పనులు ప్రారభం చేయనున్నట్టు తెలిపారు. ఈ రోడ్డు నిర్మాణం చేపట్టడం మండల ప్రజలకు జిల్లా కేంద్రానికి వెళ్ళడానికి దూరభారం తగ్గడమే కాక పెద్దపల్లి, భూపాలపల్లి జిల్లాలకు రవాణా సౌకర్యాలు మెరుగు పడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ట్రేడ్ రాష్ట్ర చైర్మన్ ప్రకాష్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య, మాజీ ఎంపీపీ మలహల్‌రావు, కాగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బడితేల రాజయ్య, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు దండు రమేష్, యూత్ అధ్యక్షుడు గడ్డం క్రాంతి, జిల్లా మత్స్యశాఖ డైరెక్టర్ జంగిడి శ్రీనివాస్, సింగిల్ విండో డైరెక్టర్ వొన్న తిరుపతిరావు, కాంగ్రెస్ నాయకులు కేశారపు చెంద్రయ్య, కిషన్‌నాయక్, రూ పేస్‌రావు, రాహుల్, కొండ రాజమ్మ, మమత, సది, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం అండగా ఉంటుంది

అధైర్య పడొద్దు ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పెద్దతూండ్ల గ్రామశాఖ అధ్యక్షుడు జక్కుల వెంకటస్వామియాదవ్ తల్లి బతుకమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా బుధవారం బాధిత కుటుంబాన్ని మంత్రి పరామర్శించి ఓదార్చారు. పీఏసీఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య, మాజీ ఎంపీపీ మల్హర్‌రావు, కాగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బడితేల రాజయ్యకాగ్రెస్ పార్టీ ఎస్సీసెల్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు దండు రమేష్, మాజీ సర్పంచ్ రాజునాయక్, నాయకులు పాల్గొన్నారు.

ఏసు బోధనలు భావితరాలకు అందించాలి

- క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు
- మంత్రి డాక్టర్ దనసరి సీతక్క



నవతెలంగాణ - ములుగు

ఏసు బోధనలు భావితరాలకు అందించాలని పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, స్త్రీ-శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క అన్నారు. బుధవారం ములుగు జిల్లా కేంద్రంలోనీ ఓలి మిని స్ట్రీట్ చర్చిలో లిటిల్ ఫ్లవర్ స్కూల్‌లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథిగా మంత్రి హాజరై కేక్ కట్ చేసి రాష్ట్ర ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఏసుక్రీస్తు బోధనలైన స్వార్థ రహిత జీవనం, ప్రేమా, దయ, ఎదుటి వారిని క్షమించే గుణం, తమకు ఉన్న జ్ఞానాన్ని పంచుకోవడం అని, శాంతి సౌభ్రాతృత్వాన్ని పంచే క్రీస్తు బోధనలు యధాతధంగా ఎంత గొప్పగా ప్రచారంలోకి వస్తే ఈ ప్రపంచానికి అంత గొప్ప మేలు జరుగుతుందని అన్నారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి క్రిస్మస్ కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవి చందర్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ఏసుప్రభు ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలపై ఉండాలి

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

ఏసుప్రభు ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. బుధవారం భూపాలపల్లి పట్టణం కేంద్రంలోని మంజూరునగర్, బాంబుల గడ్డ, సుభాష్ కాలనీ, జంగేడు, కాకతీయ కాలనీ, శాంతినగర్, కాశీంపల్లి కొంపెల్లి చర్చిలలో క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు క్రీస్తు జయంతి సందర్భంగా క్రైస్తవ సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఏసు తన జీవితాన్ని సర్వమానవుల శ్రేయస్సుకు అంకితం చేసిన శాంతి దూత అన్నారు. ఆయన సందేశాలు ప్రేమ, క్షమ, త్యాగానికి ప్రతీక అన్నారు. సమాజంలో శాంతి, సామరస్యాన్ని నెలకొల్పడంలో ప్రతి ఒక్కరూ ఏసు మార్గ దర్శకత్వాన్ని పాటించాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తుందని అన్నారు. అనంతరం క్రిస్మస్ వేడుకలలో భాగంగా ప్రత్యేక ప్రార్థనలు, క్రిస్మస్ కీర్తనలు నిర్వహించారు. ప్రజల మధ్య ఆత్మీయతను పెంపొందించేందుకు క్రిస్మస్ వేడుకలు ఒక మంచి వేదిక అని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఇస్లావత్ దేవాన్, వర్కింగ్ ప్రెసిడెంట్ పిప్పాల రాజేందర్, కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్, పట్టణం ఖ్యాతరాజు సాంబమూర్తి, అంబాల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



అకాల వర్షంతో కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యం

నవతెలంగాణ-గణపురం

గణపురం మండలంలో బుధవారం అకాల వర్షంతో కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యం తడిసిపోయింది. ఆర్గాలు పండించిన పంట కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఆరబోశారు. మ్యాచరింగ్ రాకపోవడంతో కొనుగోలు కేంద్రంలోనే ధాన్యాన్ని ఆరబోసి ఉంచారు. మంగళవారం సాయంత్రం నుండి వాతావరణంలో మార్పు వచ్చింది. చిన్న చిన్నగా చినుకులు పడుతూ బుధవారం ఒక్కసారిగా వర్షం కురిసింది ఉదయం నుండి సాయంత్రం వరకు వర్షం పడుతూనే ఉంది. దీంతో రైతులు ముందస్తు జాగ్రత్తగా టార్పిన్ కవర్లు కప్పినప్పటికీ లాభం లేకుండా పోయింది. దీంతో అన్నదాతలు ఆగమయ్యారు. కొనుగోలు కేంద్రాల్లో సక్రమంగా పారుదను దొరకక లారీలు రాక నాన ఇబ్బందులు పడుతూ తల్లడిల్లుతుంటే మరోపక్క అకాల వర్షం రైతులను నట్టేట ము%శీ%చిది.

ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మెన్ అయిలి మారుతి చేయూత

నవతెలంగాణ-గణపురం



మండలం లోని బుద్ధారం గ్రామపంచాయతీ పరిధి తిమ్మాపూర్ గ్రామానికి చెందిన మల్లెబోయిన స్వామి కొన్ని సంవత్సరాల క్రితం లారీ ఆక్సిడెంట్‌లో కుడి కాలు శాశ్వతంగా కోల్పోయాడు. బాధితుడికి బుధవారం ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ ఆయిలి మారుతి ఎలక్ట్రిక్ వెహికిల్ అందజేశారు. ఈ సందర్భం గా మారుతి మాట్లాడుతూ... నిరుపేద కుటుంబానికి చెందిన స్వామి కాలు పోవ డంతో ఇంటికే పరిమితమయ్యాడని అన్నారు. అప్పటినుండి అతని భార్య కు టుంబ పోషణకు ఇబ్బంది పడుతుండగా చెలించిపోయి ఈవీ స్కూటర్‌ను అం దజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు సాంబరాతి పోషన్న డాక్టర్ పూదారి దత్తగౌడ్, ఫౌండేషన్ యూత్ ఇన్‌చార్జి చింతకింది రాజు, పేరాల సంతోష్, పాల్గొన్నారు.

ఏజెన్సీలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

నవతెలంగాణ -తాడ్వాయి



ఏజెన్సీలో బుధవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తాడ్వా యి, నార్లాపూర్, కాటాపూర్, జంపంగవాయి(కొత్తూరు)లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. పలు విద్య సంస్థల్లో విద్యార్థులు శాంతాక్లాజ్, దేవదూతల వేషధారణలో ఆకట్టుకున్నారు.ఏజెన్సీలోని ఆయా చర్చిల పరిధిలో పేదవారికి దుస్తులను పంపిణీ చేశారు. ఏసు జీవనం అందరికీ ఆదర్శనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏజెన్సీలోని పాస్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు ఉచిత కంటి పరీక్షలు

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటిడిఏ

మండల కేంద్రంలోని శ్రీ సాయిబాబా దేవాలయం ఫంక్షన్ హాల్‌లో బుధవారం శంకర కంటి ఆసుపత్రి హైదరాబాద్ వారిచే ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. సాయిబాబా దేవాలయం కమిటీ చైర్మన్ పెండ్యాల ప్రభాకర్ ఆధ్వర్యంలో శిబిరం ఏర్పాటు చేయగా మారుమూల గ్రామాల నుండి వందమంది కంటి పరీక్షలు చేసుకున్నారు. 30 మందికి సర్జరీ చేయాలని వైద్యులు తెలిపారు. ఉచిత కంటి ఆపరేషన్ల కోసం ప్రత్యేక బస్సులో హైదరాబాద్ లోని శంకర ఐ ఆస్పత్రికి పంపించారు. కాగా సాయి బాబా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పాల్గొన్న వృద్ధులందరికీ ఉచిత భోజన సౌకర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో శంకర ఆస్పత్రి సిబ్బంది రాహుల్ ఐ గేర్, దేవాలయం కమిటీ కార్యదర్శి బచ్చు సతీష్, కోశాధికారి చిందుకూరి వెంకట్రావు, అటిక సతీష్, ఎగ్గడి జగదీష్, మాదరి తిరుపతి, బట్టు రమేష్ బ్యూటిషన్ ట్రైనర్ సరిత, బ్యూటీషన్ కోర్స్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



వర్షంలో సైతం సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరసనలు

నవతెలంగాణ- ములుగు

ములుగు జిల్లా కేంద్రంలో 16వ రోజు సమగ్ర శిక్షా ఉద్యోగుల నిరవధిక సమ్మెలో భాగంగా బుధవారం సమగ్ర శిక్ష ఉద్యోగులు వర్షంలో సైతం గొడుగులు పట్టుకొని నిరసన తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మె కార్యక్రమాలు వినూత్నమైన రీతిలో చేస్తున్నప్పటికీ ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన రాకపోవడం హాస్యస్పదమని జాక్ నాయకులు తెలిపారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి మాకు న్యాయం చేయాలని కోరారు. పదో తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులకు పరీక్షలు సంభవిస్తున్న దృష్ట్యా తక్షణమే సమగ్ర శిక్ష ఉద్యోగస్తులను పేస్కేల్ ఇస్తూ రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉద్యోగులు ఏదైనా కారణం చేత చనిపోతే దహన సంస్కారాలకు ఇచ్చే ఫినరల్ చార్జెస్ రూ. 20 వేల నుండి 30 వేల రూపాయలు పెంచిన ప్రభుత్వం బతికి ఉండి ఎల్లప్పుడూ వెట్టిచాకిరి చేస్తూ విద్యార్థుల జీవి తాలను తయారు చేస్తున్న ఉద్యోగస్తులకు మాత్రం పట్టించుకోకపోవడం తగదని అన్నారు. ఈ కార్యక్రమంలో



ములుగు జిల్లా సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం అధ్యక్షులు చల్లా భాస్కర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సోమిడి కరుణాకర్, కోశాధికారి కుమార్ పాడియా, కార్యవర్గ సభ్యులు సుజాత, విజయలక్ష్మి, ప్రమీల,శ్రీదేవి,వెంకటలక్ష్మి,రమేష్, సమన్వయకర్తలు నీలంబాబు,శారదా,భారతి రజనీ,వసంతరావు,వేంకటేష్,ఈశ్వరి, చందన, అనిత, సమగ్ర శిక్ష ఉద్యోగులు పాల్గొన్నారు.



ఏజెన్సీలో అకాల వర్షం.. అతలాకుతలం

పొలాల్లోనే నేల వాలుతున్న వరి ... కేంద్రాల్లో తడిసిన ధాన్యం..

నవతెలంగాణ -తాడ్వాయి

అకాల వర్షాలతో ఆరుగాలం శ్ర మించి పంట సాగు చేసిన అన్నదాత లకు కంటిమీద కునుకు లేకుండా చే స్తున్నాయి. కోతకు వచ్చిన సమయం లో కురుస్తున్న వానలతో దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. మరోవైపు కోత కోసిక ధాన్యాన్ని కేంద్రాల్లో ఆరబెడితే తడిసి ముద్దవడమే కాకుండా కొట్టుకుపోతున్నాయి. రెండు రోజుల నుండి కురుస్తున్న వర్షాలతో తాడ్వాయి మండలవ్యాప్తంగా ధాన్యం తడిచింది తాడ్వాయి, కాటాపూర్ నార్లాపూర్ బీరెల్లి, మేడారం ఊరటం కొత్తూరు, కన్నెపల్లి మండలంలోని ఏజెన్సీలో రైతులు ఇబ్బంది పడుతున్నారు. ప్రస్తుతం ధాన్యం కోతులకు వరి కోత యంత్రం గంటకు రూ.3000కు పైగా వసూలు చేస్తున్నారు. వర్షాలు ఇదే విధంగా కురిస్తే చేను కోత మిషన్ గంటకు రూ.3200 నుంచి రూ. 3500 వరకు పెంచే అవకాశం ఉందని అన్నదాతలు వాపోతున్నారు. ప్రభుత్వం ఉచితంగా టార్పాలిన్‌లు అందించాలని రైతులకు కోరుతున్నారు. అలాగే తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. రూ.500 బోనస్ వెం టనే మంజూరు చేసి రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు.



పోడు భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలి

- తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి సామచంద్రారెడ్డి

నవతెలంగాణ-గోవిందరావుపేట

సాగులో ఉన్న పోడు రైతులందరికి పోడు పట్టాలు ఇవ్వాలని తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి సామ చంద్రారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని పస్రా గ్రామ పార్టీ కార్యాలయంలో క్యాతం సూర్యనారాయణ అధ్యక్షతన సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. చంద్రారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. డిసెంబర్ 27న మండల కేంద్రంలో చేపట్టే ధర్నా కార్యక్రమంలో రైతులు భాగస్వామ్యం కావాలని కోరారు. కులాలకు మతాలకు అతీతంగా, రాజకీయ పార్టీలకు అతీతంగా వ్యవసాయాన్ని రైతులు కాపాడుకోవాలని అన్నారు. రైతు సంఘం బలోపేతం కోసం ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. వ్యసాయరంగాన్ని కార్పోరేటీకరణకు బీజేపీ యత్నిస్తుందన్నారు. తెలంగాణలో గత ప్రభుత్వం ఉన్న భూములను దొరలకు, భూస్వాములకు అప్ప చెప్పింది అన్నారు. బీడు భూములకు, గుట్టలకు రియల్ ఎస్టేట్‌లకు రైతుబంధు, రైతు బీమా ఇవ్వడం జరిగిందన్నారు. కానీ 30 సంవత్సరాలపైబడి సాగులో ఉన్న రైతులకు మాత్రం సంక్షేమ పథకాలు అందక నిరాశ్రులయ్యారని అన్నారు. ధరణి పేరుతో ధనికులను పెంచి పోషించిందన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకొచ్చిందని, సాగులో ఉన్న ప్రతి రైతుకు పట్టాలు ఇవ్వాలని కోరారు. లక్నవరం చెరువు కాలువలు మరమ్మతులు చేపట్టాలని పునర్నిర్మానం చేయాలని అన్నారు. లేదంటే పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వెంకటరెడ్డి, రైతు కమిటీ సభ్యులు మారబోయిన సారయ్య, యానాల ధర్మారెడ్డి గుండు రామస్వామి, గుండు లెనిన్, సదానందచారి, తదితరులు పాల్గొన్నారు.



మనుస్మృతి మూలాలను రూపు మాపాలి

- రాజ్యాంగ పరిరక్షణ సమితి కన్వీనర్ జన్ను రవి
- డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రత్నం ప్రవీణ్

నవతెలంగాణ - ములుగు

మనుస్మృతి మూలాలను రూపు మాపాలని రాజ్యాంగ పరిరక్షణ సమితి కన్వీనర్ జన్ను రవి, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రత్నం ప్రవీణ్ పిలుపునిచ్చారు. బుధవారం ములుగు జిల్లా కేంద్రం అంబేద్కర్ సెంటర్‌లో మనుస్మృతి ప్రతులను దహనం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ నేటికీ మెజార్టీ ప్రజలు మను ధర్మ శాస్త్రం వల్ల అనేక అసమానతలను అనుభవిస్తున్నారని అన్నారు. కులవ్యవస్థ వల్ల శూద్రులు, మహిళలు వేల ఏండ్లుగా ఊరికి బయట అంటరానివాళ్లుగా చిత్రీకరించబడ్డారని, అది ఇప్పటికీ వివిధ రూపాల్లో కొన సాగుతుందన్నారు. సనాతన ధర్మం, మనుధర్మం వల్ల మెజారిటీ ప్రజలు హక్కులు పొందలేక పోతున్నారని అన్నారు. కులమతాలతో సంబంధం లేకుండా ఐక్యంగా రాజ్యాంగాన్ని రక్షించుకోవాలని కోరారు. రాజ్యాంగం లేకుంటే సామాజిక న్యాయమనేదే లేదని, ప్రజాస్వామ్యానికి చోటే ఉండదని, ఫెడరలిజం కానరాదని, లౌకిక విలువలు సమాదవుతాయని అన్నారు. రాజ్యాంగాన్ని మార్చి మనుధర్మ శాస్త్రాన్ని అమలు చేసే కుట్రలు జరుగుతున్నాయని, అందుకే అంబేద్కర్ మనుస్మ తిని దహనం చేసిన ఈ రోజున రాజ్యాంగాన్ని రక్షించుకుంటామని ప్రతి ఒక్కరూ ప్రతినబూనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు ఓరుగంటి అనిల్, మాదారపు రాజు, అల్వాల రాజ్‌కుమార్, పెండల రామస్వామి కలువల రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

4

జనగామ

గురువారం | డిసెంబర్ 26, 2024 | www.navatelangana.com

ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా..

సోమన్న ఆలయంలో ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి పూజలు

నవతెలంగాణ-పాలకుర్తి



ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఎమ్మెల్యే మామిడాల యశస్వినీ రెడ్డి కుటుంబ సమేతంగా బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఈవో సల్వాది మోహన్ బాబు ఆధ్వర్యంలో అర్చకులు ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డిని పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికి అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. ఆలయ అధికారులు ఎమ్మెల్యే యశస్వినీరెడ్డికి శేష వస్త్రాలను సమర్పించారు. ఆలయ సమస్యలను ఈవో ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. అనంతరం ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి కోసం కృషి చేస్తానని తెలిపారు. పర్యాటక కేంద్రంగా మరింత అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని తెలిపారు. ఈకార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ కొత్తపెల్లి వెంకటయ్య, ఆలయ అర్చకులు దేవగిరి అనిల్ శర్మ, మత్తగజం నాగరాజు తదితరులు పాల్గొన్నారు

ఉద్యమాల పురిటిగడ్డపై ఎర్రజెండా రెపరెపలు

27 నుండి జనగామ సీపీఐ(ఎం) జిల్లా మహాసభలు


ప్రజా ఉద్యమాలకు ఊపిరి పోస్తున్న కమ్యునిస్టులు

సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఉద్యమాలు

నిలువ నీడకోసం కథం తొక్కుతున్న నిరుపేదలు

నవతెలంగాణ-జనగామ

ప్రజా ఉద్యమాలకు నెలవు జనగామ. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి కేంద్రబిందువైన ఉద్యమాల పురిటి గడ్డపై ఎర్రజెండా రెపరెపలాడుతుంది. నాటి నుండి నేటి వరకు పోరు గడ్డ, జనగామ ప్రజా ఉద్యమాలకు కమ్యునిస్టులు ఊపిరి పోస్తున్నారు. ప్రజా సమస్యల పరిష్కారంగా ఉద్యమాలు సాగుతున్నాయి. స్థానిక సమస్యలతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు జరుగుతున్నాయి. రైతులు, వ్యవసాయ కార్మికుల, అసంఘటిక కార్మికులు దళిత, గిరిజన, మైనార్టీ, వృత్తిదారుల మహిళల విద్యార్థులు, యువజనులు, ఉద్యోగులు ఎద్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం సీపీఐ(ఎం) కేంద్ర, రాష్ట్ర కమిటీల పిలుపుతో ఉద్యమాలు నిర్వహించడంతో పాటు స్థానిక సమస్యలపైన ఎర్రజెండా నీడలో ఎప్పటికప్పుడు ప్రజలను చైతన్యం చేస్తూ పోరాటాలను చేపడుతున్న ఈపోరాటాల పురిటి గడ్డపైన ఈ నెల 27, 28 తేదీల్లో జనగామ కేంద్రంగా సీపీఐ(ఎం) జిల్లా 3వ మహాసభలు జరుగనున్నాయి. మహాసభ విజయవంతానికి పార్టీ గ్రామ శాఖ సభ్యుడు మొదలుకొని జిల్లా కార్యదర్శి వరకు అందరు కదలి పని చేస్తున్నారు. మహాసభల నిర్వ హణ కోసం ప్రజలను భాగ స్వాములను చేసేందుకు పార్టీ శ్రేణులు కసరత్తు చేస్తున్నారు. జల్లాలోని స్టేషన్‌ఘన్‌పూర్ నియోజక కేంద్రంలో నిర్వ హించే జిల్లా మహాసభల సందర్భంగా స్టేషన్‌ఘన్‌పూర్ నియోజక కేంద్రంలో భారీ ర్యాలి నిర్వ హించ డంతో పాటు మహాసభల్ని అట్టాహాసంగా నిర్వహించ నున్నారు. రాఘవులు, తమ్మి నేని, వీరయ్య, జూలకంటి, అబ్బాస్ వంటి ప్రముఖులు మహాసభలో పాల్గొననున్నారు.





కథం తొక్కుతున్న కార్మికులు...

పనికి తగిన వేతనాలతో పాటు పీఎఫ్, ఈఎస్ఐ చెల్లించాలని అన్నిరంగాల కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు పోరాటాలు నిర్వహిస్తున్నారు. వీటికి తోడుగా ప్రధానంగా జనగామ పట్టణంలో రోడ్డుపైన చిరు వ్యాపారాలు నిర్వహించుకుంటున్న తోపుడు బండ్లు, పూల బండ్లు, కూరగాయలు తదితర చిరు వ్యాపారులను మున్సిపల్ అధికారులతో పాటు పోలీసులు వేదింపులకు గురిచేసి వారిని వ్యాపారాలకు అడ్డు పడుతుంటే సీఐటీయూ అండగా నిలిచింది. వారిని అఖ్యం చేసి పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వస్తున్న పరిస్థితి ఉంది. అలాగే గ్రామ పంచాయితీ కార్మికులకు వేతనాలు పెంచాలని, కార్మికులకు సకాలంలో వేతనాలు చెల్లించాలని అనేకమార్లు జీపీ సిబ్బందితో కలిసి సీఐటీయూ అధ్వర్యంలో ఉద్యమాలు నిర్వహించారు. అలాగే మెప్మా ఆర్‌పీలకు పనికి తగ్గ వేతనాలు చేల్లించాలని, హమాలీలకు వేల్ఫర్ బోర్డు ఏర్పాటుచేయాలని, భవణ నిర్మాణ రంగ కార్మికుల సమస్యలపైన, జనగామలో పరిశ్రమలు నెలకొల్పి నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలని అనేక మార్లు వివిద రూపాల్లో సీఐటీయూ ఆధ్వర్యంలో ఉద్యమాలు నిర్వహించారు. కొత్త జిల్లాల పునర్విభజనతో జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్, పాలకుర్తి నియోజకవర్గాలు ఈజిల్లాలో ఉండగా జిల్లా పరిధిలోని అన్ని మండలాలు ఉద్యమాలకు కేంద్ర బిందువులు. ఇక కమ్యూనిస్టుల బలం ఎక్కువేనని చెప్పడంలో ఎలాంటి సందేహాలు ఉండవు.

జనగామ రెండు పర్యాయాలు ఎమ్మెల్యేలుగా సీపీఐ(ఎం) అభ్యర్థులు గెలుపొందారు. 1984-89లో ఎసీ రెడ్డి, 1994-99 సీహెచ్.రాజారెడ్డిలు, ఉమ్మడి అంధ్రప్రదేశ్‌లో శాసనసభ సభ్యులుగా గెలుపొందారు. ఇంతటి చరిత్ర కలిగిన ఈప్రాంతం ఇప్పటికీ ఉద్యమాల పురిగడ్డగానే పేరు సంపాదించింది. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంతో పాటు ప్రత్యేక జనగామ జిల్లా ఏర్పాటు ఉద్యమం నిర్వహించి జిల్లాను సాధించుకున్నారు. ఆనాటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం స్ఫూర్తిగా పోరు సాగించారు. పోరుగడ్డగా పేరు సంపాదించడానికి అనేక ఉద్యమ కారణాలు ఉన్నాయి.



ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే జనగామకు ప్రత్యేక స్థానం ఉంది. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి కేంద్రం జనగామ ప్రాంతం. దొడ్డి కొమురయ్య, చాకలి అయిలమ్మ, షేక్ బందగి, నల్లా నర్సింహులు, ఎసీరెడ్డి నర్సింహ్మారెడ్డి, ఠాను నాయక్, దర్యానాయక్ వంటి ప్రముఖుల ఉద్యమాలకు కేంద్రం. దోపిడి, పీడనకు వ్యతిరేకంగా సర్వాయి పాపన్న వంటి ఎందరో యోధులు పోరాటంగా ఎంచుకున్న ప్రాంతం జనగామ. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి కారణమైన విస్నూరి రామచంద్రారెడ్డి(బాబుదొర) తరమికొట్టిన

ఉద్యమాల పురిటి గడ్డ జనగామ

ప్రాంతం. రజాకార్ల అగడాలకు తట్టుకొని మహిళలు వడిసెల రాళ్లతో వడివడిగా వసిరి తరిమి కొట్టిన ప్రాంతం. నాటి నుంచి నేటివరకు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట ఉద్యమం మొదలుకొని తెలంగాణ రాష్ట్ర సాధన, జనగామ జిల్లా సాధన ఉద్యమం, జిల్లా సమీకృత నూతన కలెక్టరేట్ భవన నిర్మాణం కోసం ఇండ్లను త్యాగం చేసిన ఎసీ రేడ్డి కాలనీ వాసులకు డబుల్ బెడ్ రూం ఇండ్ల సాధన ఉద్యమం, జిల్లా వ్యాప్తంగా అనేక ప్రాంతాలలో ఇండ్లు, ఇండ్ల స్థలాలకోసం భూపోరాటాలు, సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికుల అనేక ఉద్యమాలకు జనగామ పురిటిగడ్డగా ఉంటుంది.



నిలువ నీడకోసం కథం తొక్కుతున్న నిరుపేదలు..

నిలువ నీడలేని నిరుపేదలు ఇండ్లు, ఇంటి స్థలం కోసం జిల్లాలో భూపోరాటాలు నిర్వహిస్తున్నారు. ప్రధానంగా బచ్చన్నపేట మండల కేంద్రంలోని గోపాల్ నగర్ 174 సర్వే నంబర్ ప్రభుత్వ భూమిలో పేద ప్రజలు గుడిసెలు వేసి ప్రభుత్వంతో పాటు పోలీసులతో, ప్రైవేట్ కబ్జా దారులతో అలుపెరుగని పోరాటం నిర్వహిస్తున్నారు. అలాగే లింగాలఘనపురం మండలం నెల్లుట్లలో, జనగామలోని పసురమడ్ల గ్రామం, చిలుపూర్ మండలంలోని రాజవరంలో గుడిసె వాసుల పోరాటంతో పాటు లింగాలఘనపురం మండలం కల్లెం గ్రామం. పాలకుర్తి మండలం మంచుప్పుల గ్రామం. నర్మెట్ట మండలం వెల్దెండ గ్రామాలలో డబుల్ బెడ్‌రూం ఇండ్ల పోరాటాలు ఉవ్వెత్తున సాగుతున్నాయి.

27, 28 తేదీల్లో స్టేషన్‌ఘన్‌పూర్‌లో సీపీఐ(ఎం) జిల్లా 3వ మహాసభలు..

జనగామ జిల్లా సీపీఐ(ఎం) మూడవ మహాసభలు ఈ నెల 27, 28 తేదీల్లో జిల్లాలోని స్టేషన్‌ఘన్‌పూర్ నియోజక వర్గ కేంద్రంలో నిర్వహించనున్నారు. ఈమహాసభల విజయవంతానికి కార్యకర్తల మొదలు కొని జిల్లా కార్యదర్శుల వరకు కష్టపడి పనిచేస్తున్నారు. గత రెండు మాసాల క్రితమే గ్రామ, మండల స్థాయి మహాసభలు జరిగాయి. . మహాసభలకు సర్వం సిద్ధమయ్యాయి. ఈమహాసభల సందర్భంగా జరిగే బహిరంగ సభకు రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, కేంద్ర కమిటి సభ్యులు వీరయ్య, నాగయ్యలు, అబ్బాస్‌లు ముఖ్యఅతిథులుగా హాజరు కానున్నారు. రెండు రోజుల పాటు జరిగే మహాసభల్లో 300 మంది ప్రతినిధులు పాల్గొనున్నారు. ఉద్యమాలకే కేంద్ర బిందువుగా ఉన్న జనగామ మహాసభలపై అన్ని రాజకీయ పార్టీలు చూస్తున్నాయి. సీపీఐ(ఎం)కు గట్టి బలం ఉన్న ప్రాంతంతో పాటు ప్రజాదరణ కలిగిన పార్టీ కావడంతో మేధావివర్గం ఆలోచిస్తుంది. భవిష్యత్తు ఉద్యమాలకు ఈమహాసభలు నాంది కానున్నాయి.



ప్రజా సమస్యలే లక్ష్యంగా..

జనగామ జిల్లాలో ప్రజా సమస్యలే లక్ష్యంగా పోరాటాలు సాగుతున్నాయి. ఈజిల్లాలో కమ్యూనిస్టు పార్టీలు బలంగా ఉన్నాయని చెప్పడంలో ఎలాంటి సందేహాలు లేవు. సీపీఐ(ఎం)గా అనేక పోరాటాలు చేశారు. జిల్లా సమగ్రాభివృద్ధి కోసం తమ పాత్ర కీలకంగా చెప్పవచ్చు. జిల్లా సాధన ఉద్యమమంలో కీలక భూమిక పోషించారు. జిల్లాలో సాగు, తాగునీరు అందించాలని, పరిశ్రమల ఏర్పాటుకు, డబుల్ బెడ్ రూం ఇండ్లకోసం, రైతుల సమస్యలతో పాటు ప్రజా సమస్యల పరిష్కారం కోసం సీపీఐ(ఎం) జిల్లా పార్టీ అని నిత్యం ప్రజా పక్షాన నిలబడి సీపీఐ(ఎం) పార్టీ అనేక ఉద్యమాలను నిర్వహించడంలో ముందుందని చెప్పవచ్చు. జిల్లాలో ప్రధానంగా ఎసీ రెడ్డి కాలనీ వాసులకు డబుల్ బెడ్ రూం ఇండ్ల సాధన కోసం ఉద్యమం నిర్వహించి సాధించిన సంఘటన గొప్పదని చెప్పవచ్చు. అలాగే జిల్లాలోని మచ్చుపహాడ్, ఆగపేట, మల్కపేట గ్రామాలలో గత 70 సంవత్సరాలుగా కాగితాలపైన భుస్వాములు పేర్లు ఉండగా సాగు చేసుకోని జీవనం సాగిస్తున్న పేద, సన్న కారు రైతులకు హక్కు కల్పించాలని, రైతులను ఐక్యం చేసి పట్టాలు సాధించారు. ఈఉద్యమం ద్వారా సుమారు 600 మందికి పైగా పేద, చిన్న సన్నకారు రైతులకు లబ్ది చేకురింది. అలాగే జిల్లా కేంద్రంలో ఇందిరమ్మ మూడవ విడత లబ్దిదారులకు ఇండ్ల స్థలాలను అప్పగించాలని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో చేసిన పోరాటం సఫలం అయిందని చెప్పవచ్చు. జనగామ మండలంలోని ఎర్రగొల్లపహాడ్ గ్రామం పరిధిలో ఉద్యమం చేసి 20 మంది గిరిజనులకు పట్టాలు ఇప్పించిన పోరాటం చెప్పదగినది. ప్రధానంగా జిల్లా కేంద్రంలో ఎసీరెడ్డినగర్ వాసులకు డబుల్ బెడ్ రూం ఇండ్ల సాధనతో పాటు పట్టణ ప్రజలకు మంచి నీటి సరఫరా, చిటకోడూర్ రిజర్వాయర్ శుద్దీకరణ కోసం మున్సిపల్ కార్యాలయం ముట్టడి, సూర్యపేట రోడ్ గుంతలు పూడ్చాలని ధర్నా, గుంతల్లో నాట్లు వేసి నిరసన తెలపడం తదితర పోరాటాలలో ప్రజలను భాగస్వాములను చేసింది. పట్టణ ప్రజల సమస్యల పరిష్కారం కోసం పాదయాత్రలు, ధర్నాలు నిరసనలతో పాటు వివిధ రూపాలలో నిరసనల కార్యక్రమం చేపట్టి ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి జరిగిందని చెప్పవచ్చు.

సీపీఐ(ఎం) జనగామ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి



ఈనెల 27 28 తేదీలలో నిర్వహించు సీపీఐ(ఎం) జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఆపార్టీ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి పిలుపునిచ్చారు. జిల్లా మహా సభల సందర్భంగా కనకారెడ్డి మాట్లా డుతూ ప్రజా ఉద్య మాలకు పురిటి గడ్డయైన జనగామ సీపీఐ(ఎం) పార్టీ మహా సభలకు ప్రాధాన్యత ఉంద న్నారు. ఈనెల 27 28 తేదీలలో జిల్లాలోని స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ కేంద్రంలో మహా సభలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈమహాసభల సంధర్భంగా 27వ తేదీన నిర్వహించు బహిరంగ సభకు ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు, మేధావులు, శ్రామికులు, కార్మికులు, విద్యార్థి, రైతాంగం, పెద్ద ఎత్తున తరలిరావాలని ఆయన కోరారు.

జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి



ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను గ్రామసభల ద్వారా ఎంపిక చేయాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి

నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికను గ్రామసభలు నిర్వహించి పారదర్శకంగా ఎంపిక చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అన్నారు. బుధవారం పాలకుర్తి నియోజకవర్గం లో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చిట్యాల ఐలమ్మ స్మారక భవనంలో సీపీఐ(ఎం) కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈసమావేశానికి సోమసత్యం అధ్యక్షత వహించగా కనకారెడ్డి పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నియోజకవర్గానికి 3500 ఇండ్లు మాత్రమే ఇస్తామని అంటున్నారు ఈ విధంగా ఇవ్వడం వల్ల ఒక్కో గ్రామానికి 10 -20 ఇండ్లు మాత్రమే వస్తాయని, ఒక్కొక్క గ్రామంలో చాలామంది నిరుపేదలు ఉన్నారని, ఈ లెక్క ప్రకారం వారు చెప్పే లెక్క సరిపోదని, అర్హులైన వారందరికీ ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన 6 గ్యారంటీ లు అమలు చేయాలని డిమాండ్ చేశారు . ఈనెల 27, 28 తేదీలలో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కేంద్రంలో సీపీఐ(ఎం) జిల్లా మహాసభలు నిర్వహిస్తున్నామని, 27న జరిగే బహిరంగ సభకు ముఖ్యఅతిథిగా సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర నాయకులు హాజరవుతున్నారని, కావున ప్రజలు కార్మికులు, రైతాంగం పెద్ద ఎత్తున పాల్గొని బహిరంగ సభను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న, మండల కార్యదర్శి మాచర్ల సారయ్య, మండల కమిటీ సభ్యులు ఏదునూరి మదర్, నాయకులు జక్కుల సోమన్న తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) భారీ బహిరంగ సభకు వేలాదిగా తరలిరావాలి

జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు



నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్

ఈనెల 27న స్టేషన్‌ఘన్‌పూర్ వేదికగా జరిగే సీపీఐ(ఎం) పార్టీ జిల్లా 3వ మహాసభల సందర్భంగా భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు ఈ బహిరంగ సభ ప్రదర్శనలో వేలాది మంది ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని ఆపార్టీ కార్యాలయంలో మండల కార్యదర్శి మునిగెల రమేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాపర్తి రాజు మాట్లాడుతూ ప్రజా ఉద్యమాలకు దిక్సూచి సీపీఐ(ఎం) ఎర్రజెండా పార్టీ అన్నారు. దేశంలో, రాష్ట్రంలో పాలకవర్గాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై సమరశీల ప్రజా పోరాటాలను నడుపుతున్న ఏకైక పార్టీ సీపీఐ(ఎం) అన్నారు. జిల్లాలో ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను గుర్తించి ఆ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ప్రజా ఉద్యమాలను నడిపామన్నారు. ఇండ్లు, ఇళ్ల స్థలాలు లేని పేదల కోసం భూ పోరాటాలు నడుపుతున్నట్లు తెలిపారు. మూడు సంవత్సరాల నుండి జిల్లాలో నిర్వహించిన ప్రజా పోరాటాలను సమీక్షించుకొని రాబోయే కాలంలో జిల్లా వ్యాప్తంగా ప్రజాసమస్యల పరిష్కారం కోసం చేపట్టబోయే ఉద్యమాలకు రూపకల్పన చేసినందుకు స్టేషన్‌ఘనపూర్‌లో ఈనెల 27, 28న రెండు రోజులపాటు పార్టీ జిల్లా 3వ మహాసభలు జరగబోతున్నాయని తెలిపారు. ఈసందర్భంగా 27న స్థానిక గ్రామపంచాయతీ క్రీడా ప్రాంగణం గ్రౌండ్ లో భారీ బహిరంగ సభ జరుగుతుందన్నారు. ఈబహిరంగ సభకు ముఖ్య అతిథిగా సీపీఐ(ఎం) పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర నాయకులు హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ బహిరంగ సభకు వేలాదిగా జిల్లా నలుమూలల నుండి పార్టీశ్రేణులు, అభిమానులు, ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో మండల కార్యదర్శి మునిగెల రమేష్, జిల్లా కమిటీ సభ్యులు కోడెపాక యాకయ్య, మండల కమిటీ సభ్యులు చిలుముల్ల భాస్కర్, శివునిపల్లి శాఖ కార్యదర్శి భూశెట్టి రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ సంకల్పం

ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి



నవతెలంగాణ-కొడకండ్ల

రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమనిని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని నరసింగాపురం గ్రామంలో రూ. రెండు కోట్ల 50 లక్షల 80 వేలతో చేపట్టే చెక్ డాం నిర్మాణ పనులకు బుధవారం ఆమె భూమి పూజ చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ పాలకుర్తి ఇన్‌ఛార్జ్ ఝాన్సీరెడ్డి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సహకారంతో పాలకుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానన్నారు. చెక్ డ్యాం నిర్మాణం చేపట్టడం వల్ల భూగర్భ జలాలు పెరిగి రైతుల బావులలో, బోర్లలో నీటి శాతం పెరుగుతుందని దీనివల్ల వ్యవసాయానికి తాగునీటికి ఎలాంటి ఇబ్బందులు ఉండాలని సూచించారు. కాంట్రాక్టర్‌లు పనులు త్వరితగతిన చేపట్టి సకాలంలో చెక్ డ్యాం పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సురేష్‌నాయక్, యూత్ అధ్యక్షుడు రాజేష్‌నాయక్, నర్సింగాపురం గ్రామ పార్టీ అధ్యక్షుడు రంగయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పల్లా దంపతులకు శివుడి ఆశీస్సులు ఉండాలి

నవతెలంగాణ-బచ్చన్నపేట



జనగామ ఎమ్మెల్యే పల్లా నీలిమ-రాజేశ్వర్ దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా బచ్చన్నపేట మండలం, నారాయణపురం గ్రామంలో మాజీ వైస్ ఎంపీపీ కల్లూరి అనిల్‌రెడ్డి దంప తులు శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జనగామ ఎమ్మెల్యే పల్లా నీలిమ-రాజేశ్వ ర్‌రెడ్డి లకు వివాహ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ ఇలాంటి వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, శివుడి ఆశీస్సులు ఎల్లప్పుడూ మీకు ఉండాలని కోరుకుంటున్నామన్నారు. ఆపద అంటే ఆదుకునే మనస్తత్వం గల ఎమ్మెల్యే పల్లా దంపతులు అన్నారు. నియోజకవర్గ ప్రజలకు ఎన్ని లక్షల ఆపరేషన్ లైన ఉచితంగా ఆసుపత్రిలో చికిత్సను అందిస్తూన్న ఎమ్మెల్యే పల్లా దంపతులకు నియోజకవర్గ ప్రజల ఆశీస్సులు కూడా ఉంటాయన్నారు.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

నవతెలంగాణ-కొడకండ్ల

క్రిస్మస్ వేడుకలను పురస్క రించుకొని బుధవారం మండల కేంద్రంతో పాటు మండ లంలోని వివిధ గ్రామాల్లో ప్రజలు నూతన వస్త్రాలను ధరించి ఆయా గ్రామా ల్లోని చర్చిలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్య క్రమంలో ఆయా గ్రామాల ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

క్రైస్తవుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

నవతెలంగాణ-పాలకుర్తి

క్రైస్తవుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి అన్నారు. క్రిస్మస్ వేడుకలను పురస్కరించుకొని బుధవారం మండల కేంద్రంలో గల చర్చిలో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి క్రైస్తవులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ విశ్వమానవ సౌభ్రాతృత్వానికి, ప్రేమకు, శాంతికి ప్రతీక అని అన్నారు. యేసు క్రీస్తు బోధనలు మానవ జీవితాలకు మార్గదర్శకాలు అని అన్నారు. సర్వ మతాల ఐక్యతకు క్రిస్మస్ పర్వదినం దోహదపడుతుందన్నారు. ఈకార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ లావుడియా మంజుల భాస్కర్ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, మాజీ సర్పంచ్ వీరమనేని యాకాంతరావు, మాజీ ఎంపీపీ గద్దం ఏక సోమయ్య, పాలకుర్తి పట్టణ అధ్యక్షుడు కమ్మగాని నాగన్న గౌడ్, దేవస్థాన మాజీ చైర్మన్ చిలువేరు కృష్ణమూర్తి, నాయకులు పెనుగొండ రమేష్, బోవనగిరి సాగర్ లతోపాటు కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల మండల అధ్యక్షులు, చర్చి పాస్టర్లు పాల్గొన్నారు.



వల్మిడి ఆలయ అభివృద్ధికి కృషి

ధ్వజస్తంభ ఏర్పాటు వేడుకల్లో ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి



నవతెలంగాణ-పాలకుర్తి

వల్మిడి ఆలయ అభివద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి అన్నారు. మండలంలోని వల్మీడీలో గల శివాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన ధ్వజస్తంభ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వల్మీడీలో గల శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో పూజారి లేకపోవడంతో సందర్శకులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఆలయంలో నిత్య పూజల కోసం పూజారిని ఏర్పాటు చేయాలని గ్రామస్తులు ఎమ్మెల్యేను కోరారు. స్పందించిన ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి ఆలయంలో పూజారి నియమించేందుకు కషి చేస్తానని తెలిపారు. శివాలయ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెడతానని భరోసా ఇచ్చారు. ధ్వజస్తంభ వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే యశస్వినీరెడ్డిని ధ్వజస్తంభ నిర్వహణ కమిటీ ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు. ఈకార్యక్రమంలో ధ్వజస్తంభ సమన్వయకర్త, మాజీ ఎంపీటీసీ తాళ్ల సోమనారాయణగౌడ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు నీరటి చంద్రయ్య, మాజీ ఎంపీటీసీ బీసు లలిత, గ్రామస్తులు చెరుకు ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజల శ్రేయస్సు కోసమే సత్యనారాయణ వ్రతం

ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

నవతెలంగాణ-పాలకుర్తి



2023 అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు ఆదరాభిమానాలతో పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యేగా గెలిపించడంతో నియోజకవర్గంలో శాంతి, సౌభా గ్యం కలగాలనే ధృఢ సంకల్పంతో పాటు ప్రజల శ్రేయస్సు కోసమే సత్యనారాయణ వ్రతాన్ని నిర్వహించామని ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో భక్తి శ్రద్దలతో, అంగరంగ వైభవంగా నిర్వహించిన సత్యనారాయణ వ్రతం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి దంపతులు, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో హనుమాండ్ల రాజేందర్‌రెడ్డి, హనుమాండ్ల రాజారామ్మోహన్ రెడ్డి, తొర్రూరు మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమాండ్ల తిరుపతి రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, ఐలమ్మ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ లావుడియా మంజుల భాస్కర్ నాయక్, పాలకుర్తి కొడకండ్ల దేవరుప్పుల మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గిరగాని కుమారస్వామిగౌడ్, ధరావత్ సురేష్ నాయక్, నల్ల శ్రీరామ్, కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, ఐలమ్మ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అనుముల మల్లారెడ్డి, దేవస్థాన మాజీ చైర్మన్ చిలువేరు కృష్ణమూర్తి, జాటోతు నెహ్రూనాయక్, జలగం కుమార్, పాలకుర్తి మాజీ ఉపసర్పంచ్ మారం శ్రీనివాస్, పాలకుర్తి పట్టణ అధ్యక్షుడు కమ్మగాని నాగన్న గౌడ్, నాయకులు బొమ్మగాని భాస్కర్ గౌడ్, గోనె మహేందర్ రెడ్డి, నలమాస రమేష్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోనె అశోక్ రెడ్డి, రాజేష్ నాయక్, యాకాంతారావు, లోనే శ్రీనివాస్, మారుజోడు సంతోష్, బానోతు కిషన్‌నాయక్‌లతోపాటు కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు సత్యనారాయణ వ్రతంలో పాల్గొన్నారు.

నవతెలంగాణ

5

మహబూబాబాద్

గురువారం డిసెంబర్ 26, 2024

www.navatelangana.com



ఫిర్యాదులపై వెంటనే స్పందించాలి

డీఎస్పీ కృష్ణకిషోర్

పెద్దవంగర పోలీస్ స్టేషన్ తనిఖీ

నవతెలంగాణ-పెద్దవంగర:

ప్రజా ఫిర్యాదులపై వెంటనే స్పందించి, పోలీస్ శాఖను ప్రజలకు మరింత చేరువ చేయాలని తొర్రూరు డీఎస్పీ కృష్ణ కిషోర్ అన్నారు. వార్షిక తనిఖీల్లో భాగంగా పెద్దవంగర పోలీస్‌స్టేషన్‌ను డీఎస్పీ బుధవారం సందర్శించారు. పలు రికార్డులను పరిశీలించి, పోలీసుల కవాతు, సిబ్బంది యూనిఫాం, సామాగ్రి కిట్‌ను తనిఖీ చేశారు. పెండింగ్ కేసులపై ఆరా తీసీ, పోలీసులకు పలు సూచనలు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల శ్రేయస్సే లక్ష్యంగా పోలీసులు విధులు నిర్వహించాలన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గ్రామాల్లో సీసీ కెమెరాలు అమర్చే విధంగా ప్రజలను చైతన్యపర్చాలన్నారు. అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపాలని ఎస్సైని ఆదేశించారు. ఈకార్యక్రమంలో తొర్రూరు సీఐ జగదీష్, ఎస్సై క్రాంతి కిరణ్, ఎఎస్సై విజయరాజు, పోలీస్ సిబ్బంది వెంకటయ్య, సుధాకర్, సంతోష్, శ్రీనివాస్, విజయ్, మోషిన్, ప్రశాంత్, అనిత, హరిష్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా.. క్రిస్మస్ వేడుకలు..



నవతెలంగాణ-పెద్దవంగర:

క్రిస్మస్ వేడుకలను మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో బుధవారం ఘనంగా నిర్వహించారు. క్రైస్తవ సోదరులు ఉదయం నుంచే ప్రార్థన మందిరాల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈసందర్భంగా కేక్ కట్ చేసి, స్వీట్లు పంచుకున్నారు. ఒకరికొకరు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మండల కేంద్రంలోని జీసస్ షైన్ చర్చిలో పాస్టర్ డానీటన్ మాట్లాడుతూ ఏసుక్రీస్తు బోధనలు, ఆయన అనుసరించిన మార్గం ప్రతి ఒక్కరికీ అనుసరణీయమని బోధించారు. ఈకార్యక్రమంలో సుంకరి ఈశ్వరి, నిహారిక, లక్ష్మినర్సమ్మ, వెంకన్న, రమేష్, పూలమ్మ, రాజు, ఇందు హాసిని, ఇషాన్, మిథున్, నిసాన్ తదితరులు పాల్గొన్నారు.

మరిపెడలో.. ఘనంగా క్రిస్మస్ వేడుకలు..

కిక్కిరిసిన చర్చిలు.. పేదలకు దుస్తులు పంపిణీ..



నవతెలంగాణ- మరిపెడ

మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని అట్లాగే మున్సిపాలిటీ పట్టణ కేంద్రంలోని పలు చర్చిలు కిటకిటలాడాయి. ఏసుక్రీస్తు పుట్టినరోజు సందర్భాన్ని పురస్కరించుకొని ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న క్రిస్టమస్ వేడుకలలో భాగంగా బుధవారం మరిపెడ పట్టణ కేంద్రాల్లోని పలు చర్చిలలో సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ఏసుప్రభు దయతో పేదలకు సాయం చేయాలనే సంకల్పంతో కొంతమంది పేదలకు అన్ని చర్చిలలో నూతన వస్త్రాలను ఉచితంగా పంపిణీ చేశారు.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు...

చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు



నవతెలంగాణ-గార్ల:

మండల వ్యాప్తంగా వివిధ చర్చి లలో ఏసుక్రీస్తు జన్మదిన వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్‌సీఎం చర్చి అధ్వర్యంలో గార్ల బాలభవన్ చర్చి లో, పినిరెడ్డిగూడెం, నగరం, ఇందిరా నగర్‌చర్చి లలో దివ్య బలి పూజలను నిర్వహించారు. మండలంలోని పెంతుకోస్తు, సీఎస్ఐ తదితర చర్చిలలో రాత్రి నుండే ఆరాధనలు, గీతాలు ఆలపిస్తూ వేడుకలను ప్రారంభించారు. పండుగ వేళ మండల వ్యాప్తంగా చర్చిలు యేసు నామస్మరణతో మారు మోగాయి. ప్రేమ, సహనం, త్యాగం, ధాతృత్వమనే సుగుణాల ఆచరణ ద్వారా మానవాళిని సన్మార్గం వైపు నడిపించిన ఏసుక్రీస్తు జీవనం అందరికీ ఆదర్శనీయమని ఆర్‌సీఎం చర్చి విచారణ గురువు దిలీప్ కుమార్ అన్నారు. క్రీస్తు బోధనలు, కార్యాచరణ ప్రపంచ మానవాళిని ఎంతగానో ప్రభావితం చేశాయని స్మరిస్తూ అయా చర్చి ల ఫాదర్‌లు, పాస్టర్‌లు ప్రజానీకానికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్‌లు కట్ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆర్‌సీఎం చర్చి ఫాదర్ హరీష్, ఫాస్టర్ లు ఉన్నారు.

20వ రోజుకు చేరిన సమగ్ర ఉద్యోగుల నిరసన దీక్ష



నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ జిల్లా సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగుల నిరసన దీక్ష బుధవారం 20వ రోజుకు చేరింది వర్షాన్ని సైతం లెక్కచేయకుండా నిరాహార దీక్ష కొనసాగించారు డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలని కాంగ్రెస్ ప్రభుత్వం వాళ్లకు రెగ్యులరైజ్ చేయాలని వర్షంలో తడుస్తూ 20వ రోజు నిరసన సమ్మె కార్యక్రమాలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో జిల్ల అధ్యక్షులు మహంకాళి వీరన్న, పీటీఐ అధ్యక్షులు వి.ప్రభాకర్, జె.నారాయణ, కొత్త శ్రీనివాసులు, కల్పన, ఉమారాణి, మాధవి, కరుణ నవీన్‌లు పాల్గొన్నారు.

మతాలకతీతంగా క్రిస్మస్ వేడుకలు

నవతెలంగాణ-గార్ల:



ఏసుక్రీస్తు జన్మదిన వేడుకల ను మండల కేంద్రం లో మతాలకు అతీతంగా కేక్ కట్ చేసి బుధవారం ఘనంగా నిర్వహించారు. కుల మతాలకు అతీతంగా సోదర భావంతో క్రిస్మస్ వేడుకలు జరుపు కొని సర్వ మతాల పట్ల గౌరవాన్ని పెంపొందించుకోవాలని ప్రముఖ మెడికల్ షాపు యజమాని జితేందర్ అగర్వాల్ అన్నారు. ఈ కార్యక్రమం లో ప్రముఖులు గుండా వెంకటరెడ్డి,మీగడ శ్రీనివాస్, సంగు నాగరాజు,ఎస్. వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

వర్తక సంఘం ఆధ్వర్యంలో.. ఘనంగా క్రిస్మస్ వేడుకలు..

పాల్గొన్న ఎమ్మెల్యే కనకయ్య

నవతెలంగాణ-గార్ల:



ఏసుక్రీస్తు జన్మదినాన్ని స్థానిక వర్తక సంఘం భవనంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య చేతుల మీదుగా కేక్ కట్ చేసి క్రైస్తవ సోదరులకు పంచిపెట్టారు.అనంతరం ఎమ్మెల్యే కనకయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సర్వ మతాలకు ప్రాధాన్యం ఇస్తుందని చెప్పారు. కులమతాలకు అతీతంగా అన్ని మతాలను గౌరవిస్తూ అందరిని సమానంగా చూసే ఏకైక వ్యక్తి సీఎం రేవంత్‌రెడ్డి అని అన్నారు. అనంతరం ఏసుక్రీస్తు జన్మదిన వేడుకల సందర్భంగా క్రైస్తవులకు ప్రభుత్వ అధ్వర్యంలో విందు భోజనం ఏర్పాటు చేశారు. ఈవేడుకలలలో డిప్యూటి తహశీల్దార్ జె.సుధాకర్,సొసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ధనియాకుల రామారావు, మాజీ ఎంపీపీ మాళోతు వెంకట్ లాల్, కాంగ్రెస్ జిల్లా నాయకులు గుండా వెంకటరెడ్డి, మాజీ ఎంఎంసీ చైర్మన్ భూక్య నాగేశ్వరరావు, వివిధ చర్చిల ఫాస్టరులు, క్రైస్తవ సోదరులు ఉన్నారు.

ఏసు జననం పాప వినాశనం కోసమే..

● మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్

విట్‌నెస్ ఆఫ్ ట్రూ లైట్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో..

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

నవతెలంగాణ-కేసముద్రంరూరల్:

కేసముద్రం మండల కేంద్రంలోని ఎన్‌టీఆర్ నగర్‌లో గల విట్‌నెస్ ఆఫ్ ట్రూలైట్ మినిస్ట్రీస్ వారి ఆధ్వర్యంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలను బుధవారం జరుపుకున్నారు.ఈవేడుకలకు మహబూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్ ముఖ్యఅతిథిగా విచ్చేసి భక్తులందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసారు. క్రీస్తు పుట్టుక మానవాళి పాప విమోచన కొరకే అని అన్నారు. అనం తరం క్రిస్మస్ కేక్ కట్ చేశారు. స్థానిక పాస్టర్ పిల్లి కుమారస్వామి కుటుంబం సంఘ పెద్దలు ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు. ఈసందర్భంగా



డబ్ల్యూటీఎల్ఎం వ్యవస్థాపక అధ్యక్షులు పిల్లి కుమారస్వామి మాట్లాడుతూ యేసుక్రీస్తు జననం ఆయన ఉనికికి ఆరంభం కాదని, ఆయన మానవ అవతారమెత్తి రాక మునుపు కూడా ఆయన ఆత్మ రూపిగా ఉన్నాడని, మానవులను వారి పాపముల నుండి విమోచించడం కొరకు వాక్యమై ఉన్న దేవుడు శరీరము దాల్చుకొని రక్తము చిందించి, మరణించి తిరిగి లేవడం కొరకే ఈలోకంలో పుట్టాడని, మానవుల హృదయంలోని అంధకారములను తొలగించి వెలుగులతో నింపడానికి వచ్చారని సందేశం ఇచ్చారు. ఈవేడుకలలో వారితోపాటు కాంగ్రెస్ పార్టీ కేసముద్రం మండలం అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వేముల శ్రీనివాస్ రెడ్డి పాల్గొని క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈకార్యక్రమంలో పాస్టర్ పిల్లి మత్తయి డోలి రాములు, చేతి సతీష్, కర్ర నర్సింహారెడ్డి, పూస అంజయ్య, బనిషెట్టి వెంకటేష్, లోకేష్, పిల్లి శ్రీనివాస్, దాసరి యాంకాంబ్రం, పూస వెంకటేశ్వర్లు, పూస కిరణ్, వరిపల్లి కృపాకర్, దయాకర్, పిల్లి వేణు, పూస పవన్, తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యసేవలు ప్రతిఒక్కరకీ అందించడమే ధ్యేయం..



● అంబులెన్స్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్

నవతెలంగాణ-ఇనుగుర్తి

తెలంగాణలో ఆరోగ్యసేవలు ప్రతిఒక్కరకీ అందించడమే ధ్యేయంగా, ప్రజాసేవే లక్ష్యంగా పనిచేస్తున్నామని మమబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్ నూతన ఆంబులెన్స్ సర్వీసును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో ఆరోగ్య సేవలు మెరుగుపరిచి ప్రతి ఒక్కరికి సేవలు అందించడమే ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ప్రజాసేవే లక్ష్యంగా చేస్తున్నామన్నారు. అంబులెన్స్ కేటాయించినందుకు వైద్యశాఖామంత్రి దామోదర్ రాజనర్సింహకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. ప్రాథమిక హాస్పటల్‌కు 30 పడకల హాస్పటల్‌గా మారుస్తానని మండల ప్రజలకు హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో జిల్లా వైద్య అధికారి మురళీధర్, హాస్పిటల్ డాక్టర్ సురేష్, భిక్షపతి మండల పార్టీ అధ్యక్షుడు కురెల్లి సతీష్, జిల్లా నాయకులు బైరు అశోక్ గౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు గంజి రాజేందర్‌రెడ్డి, దేవులపల్లి వెంకన్న, పీఏసీఎస్ డైరెక్టర్ కొట్టం మహేందర్, మార్కెట్ డైరెక్టర్ కొట్టం రాము, చిన్నాల కట్టయ్య, మలిశెట్టి శ్యామ్, కుంచాల రమేష్, మామిడి జనార్ధన్, వల్లముల మురళి, శ్రీనివాస్ రెడ్డి, సతీష్, చందు, యూత్ నాయకులు చరణ్, అజయ్, సుధీర్, ప్రశాంత్ వివిధ గ్రామ పార్టీ అధ్యక్షులు, హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అకాల వర్షం రైతన్న ఆగం..!



కొనుగోలు కేంద్రాల్లో తడిసిన వరి ధాన్యం

ఒక్కసారిగా చల్లబడిన వాతావరణం

చిరుజల్లులతో రైతన్న ఆందోళన

నవతెలంగాణ-బయ్యారం

పంట చేతికొచ్చిన వేళ అకాల వర్షం రైతన్నను ఆగం చేసింది. వర్షానికి వ్యవసాయ మార్కెట్లు, కొనుగోలు కేంద్రాలు, కల్లాల్లోని ధాన్యం తడిసింది. బుధవారం ఒక్కసారిగా వాతావరణం చల్లబడి ఎడతెరపి లేని చిరు జల్లులతో మోస్తరు వాన పడింది. కోత దశలో ఉన్న వరితో పాటు ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల కొనుగోళ్ల ఆలస్యమై చాలాచోట్ల ఆరబెట్టిన ధాన్యం చిరుజల్లులు పడగా ధాన్యాన్ని కాపాడేందుకు టార్పాలిన్లు, పరదాలు కప్పుతూ అన్నదాతలు నానాపాట్లు పడాల్సి వచ్చింది. వాతావరణం ఒక్కసారిగా చల్లబడడంతో రైతన్నలు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.

అకాల వర్షంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం



అకాల వర్షంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. ఒక్కసారిగా వాతావరణంలో వచ్చిన మార్పుతో కొనుగోలు కేంద్రాల్లో పోసిన ధాన్యం ఎక్కడ తడిచిపోతుందేమోనని తీవ్ర ఆందోళన చెందాల్సి వస్తుంది.

కుసుసోత్ భద్రు, రైతు

ప్రభుత్వం త్వరితగతిన కొనుగోలు చేయాలి



కొనుగోలు కేంద్రాల్లోని వరి ధాన్యాన్ని ప్రభుత్వం త్వరితగతిన కొనుగోలు చేయాలి. అకాల వర్షం కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. పంట చేతికి అందివచ్చిన సమయంలో అకాల వర్షం కారణంగా తీవ్ర ఆందోళన పడుతున్నాం.

బోడ భద్రు, రైతు

నున్న రమణ ఆశయాలు కొనసాగించాలి..

● సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్

నవతెలంగాణ-మహబూబాబాద్ /గార్ల:

ప్రముఖ రాష్ట్రస్థాయి కబడ్డీ క్రీడాకారుడు నున్న రమణ ఆశయాలు కొనసాగించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్ అన్నారు. బుధవారం . డోర్నకల్ మండలం తహసీల్దార్ బంజర గ్రామంలో నున్నా రమణ ప్రధమ వర్ధంతి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు సభకు ఖమ్మం జిల్లా సీపీఐ(ఎం) కార్యదర్శి వర్గ సభ్యురాలు బండి పద్మ అధ్యక్షత వహించగా మహబూబాబాద్ జిల్లా సీపీఐ(ఎం) కార్యదర్శి సాధుల శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తగా తండ్రి ఆశయాల సాధనలో వారసుడిగా, కబడ్డీ క్రీడాకారుడిగా రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందిన నున్న రమణ స్ఫూర్తిగా నేటితరం యువత ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. మతోన్మాద ప్రభావం రోజురోజుకీ పెరుగుతున్న ప్రస్తుత సమాజంలో తండ్రి నున్న పుల్లయ్య అందించిన ఎర్ర జెండా వారసత్వంలో కుటుంబ సభ్యులందరూ నడుస్తూ పీడిత ప్రజల కోసం సాగే విముక్తి ఉద్యమాలలో ముందు వరసలో ఉంటున్న నున్న పుల్లయ్య కుటుంబ సభ్యులను ప్రస్తుత సమాజం ఆదర్శంగా తీసుకోవాన్నారు. చిన్ననాటి నుండే విప్లవ భావాలు కలిగిన నున్న రమణ విద్యార్థి ఉద్యమాల్లో చురుకైన పాత్ర పోషించి, ఉద్యమాలతో పాటు శారీరక మానసిక ఉల్లాసాన్ని పెంచే క్రీడలను ప్రోత్సహించి తనతో పాటు కార్యకర్తలను కబడ్డీ క్రీడలో మంచి నైపుణ్యం కలిగిన క్రీడాకారులుగా జట్టును తీర్చిదిద్దడంలో తనతోపాటు మారుమూల గ్రామంగా ఉన్న బంజర గ్రామానికి రాష్ట్రస్థాయి గుర్తింపు తేవడంలో నున్నా రమణ పాత్ర మరువలేనిదన్నారు. విధానాల ఆచరణలో తేడాలున్న అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పోరాడటమే విముక్తి కల్పించడమే ఎర్రజెండాల అంతిమ విధానమన్నారు. నున్న రమణ ప్రధమ వర్ధంతి సందర్భంగా రాబోయే రోజుల్లో ఎర్రజెండా పార్టీల కార్యకర్తలు అందరూ సామ్రాజ్యవాద ప్రపంచీకరణ విధానాలకు వ్యతిరేకంగా, కేంద్ర ప్రభుత్వం బిజెపి



అనుసరిస్తున్న మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా సమాజాన్ని చైతన్య పరుస్తూ సమరశీల పోరాటాలకు సిద్ధం కావడమే రమణకు అర్పించే నిజమైన నివాళి అని అన్నారు. ఈ వర్ధంతి సభలో కుటుంబ సభ్యులు పుల్లయ్య పెద్ద కుమారుడు సీపీఐ(ఎం) ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, పుల్లయ్య కుమార్తె ఖమ్మం జిల్లా సీపీఐ(ఎం) కార్యదర్శి వర్గ సభ్యురాలు బండి పద్మ , పుల్లయ్య అల్లుడు ఖమ్మం జిల్లా పాలేర్ డివిజన్ సీపీఐ(ఎం) కార్యదర్శి బండి రమేష్, సీపీఐ(ఎం) ఖమ్మం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్ర శ్రీకాంత్, వై.విక్రం, బుక్య వీరభద్రం, మాదినేని రమేష్, సీపీఐ(ఎం) మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శెట్టి వెంకన్న, గునిగంటి రాజన్న సీపీఐ(ఎం) డోర్నకల్ మండల కార్యదర్శి ఉప్పనపల్లి శ్రీనివాస్, సీపీఐ(ఎం) ఖమ్మం జిల్లాల నాయకులు, తాళ్లపల్లి కృష్ణ, షేక్ బషీరుద్దీన్, నవీన్ రెడ్డి, బొమ్మన అశోక్, సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య, జిల్లా కమిటీ సభ్యులు హెచ్.లింగయ్య, సీపీఐఎం ఎల్ న్యూ డెమోక్రసీ వరంగల్ జిల్లా కార్యదర్శి నున్న అప్పారావు, సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ గ్రామ నాయకులు యాస వెంకట్ నారాయణ, కర్ల చిలకారెడ్డి, యాస భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

రతన్ టాటా సేవలు అభినందనీయం

సతీష్ జక్కుల, టాటా ఎఐఐ మేనేజర్.

నవతెలంగాణ-మహబూబాబాద్

భారతదేశంలో అత్యంత విశ్వసనీయమైన 154 సంవత్సరాల అపార అనుభవం,150 రకాల వ్యాపారాలు కలిగిన టాటా కంపెనీ సేవలు అభినందనీయమని టాటా ఏఐఏ మేనేజర్ జక్కుల సతీష్ అన్నారు. రతన్ టాటా పుట్టిన రోజు డిసెంబర్ 28న పురస్కరించుకొని బుధవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని సికింద్రాబాద్ తండాలోని దైవ క్రుప వృద్ధుల ఆశ్రమంలో ఉన్న వద్దులకు దుప్పట్ల పంపిణీ, నిరాదరణకు గురైన పిల్లల సమక్షంలో రతన్ టాటా పుట్టిన రోజు వేడుకలు నిర్వహించారు. రతన్ టాటా కుటుంబంలో ఉన్న ప్రతి వ్యక్తికి లైఫ్ ఇన్సూరెన్స్ ఉండాలన్నది ఆయన లక్ష్యమన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ రాము, డాక్టర్ విజయ, దైవకృప ఫౌండర్ లోకేష్, టాటా ఎఐఎ లీడర్స్ వీరన్న, వెంకన్న, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ ఇసుక రవాణా పై ఉక్కు పాదం..

తహసిల్దార్ డి.సైదులు, ఎస్సై సతీష్

నవతెలంగాణ-మరిపెడ



మరిపెడ మండలంలోని ఆకేరు, మున్నేరు, పాలేరు వాగుల నుండి అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు ఉంటాయని, చట్టాన్ని ఉల్లంఘించి అక్రమ తరలింపుకు పాల్పడితే వారిపై ఉక్కు పాదం మోపుతామని మరిపెడ తహసిల్దార్ డి.సైదులు, మరిపెడ ఎస్సై బి.సతీష్ గౌడ్‌లు తెలిపారు. బుధవారం మరిపెడ పట్టణ కేంద్రంలోని స్థానిక ఆర్ అండ్‌బి గెస్ట్ హౌస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశానికి మరిపెడ తహసిల్దార్ డి.సైదులు, నరసింహుల పేట తహసిల్దార్ సిహెచ్.నాగరాజ్, మరిపెడ ఎస్సై బి.సతీష్‌గౌడ్‌లు పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఆకేరు, మున్నేరు, పాలేరు, వాగులలో ఉన్న ఇసుకను కొంతమంది అక్రమంగా తరలించడం చట్టరీత్యా నేరంగా పరిగణిస్తామన్నారు. ఇటీవల తానంచర్ల గ్రామంలో జరిగిన ఓ సంఘటన దృష్ట్యా అడ్డగించిన అధికారులపై దాడులకు పాల్పడగా విచారణ అనంతరం వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో వారు జైలు పాలు అయిన సంఘటనను గుర్తు చేశారు. అక్రమంగా ఇసుక తరలిస్తున్న కొన్ని వాహనాలకు నెంబర్లు సైతం ఉండటం లేదన్నారు. ప్రభుత్వ నిర్మాణాలకు, ఇందిరమ్మ ఇండ్లకు సంబంధిత అధికారుల అనుమతులతో సహకరిస్తామన్నారు. సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో సంప్రదించి ఎన్ని ట్రిప్పులు, ఎంత ఇసుక అవసరమో చర్చించినాక అనుమతులకు అవకాశాలు ఇస్తామన్నారు. పోలీస్, రెవెన్యూ, అధికారుల హెచ్చరిక చర్యలను పట్టించుకోకుండా మూర్ఖంగా ప్రవర్తిస్తే వారిపై ఉక్కు పాదం మోపుతామని హెచ్చరించారు. రెండు మూడు రోజులలో ఆయా వాగులలో ట్రంచ్‌లు తవ్విస్తామని, ఇకనుంచి పంచాయతీ కార్యదర్శి వీఆర్ఏ, పోలీస్‌ల నిఘా ఉంటుందని, మండల ప్రజలు మేము తీసుకునే నిర్ణయాలకు అనుకూలంగా సహకరించాలని వారు కోరారు. ఈసమావేశంలో రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ శరత్ చంద్ర, సిబ్బంది తదితరులు ఉన్నారు.

డోర్నకల్‌లో.. క్రిస్మస్ వేడుకలు



నవతెలంగాణ-మహబూబాబాద్

డోర్నకల్ కేథిడ్రల్ ఎపీఫని చర్చిలో క్రిస్మస్ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. క్రిస్మస్ వేడుకల సందర్భంగా చర్చిని నిత్య నూతనంగా రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు చర్చి ప్రాంగణాన్ని శోభయానంగా అలంకరించారు తెల్లవారు జామున పాస్టర్ రపొని తొలి ఆరాధన ప్రార్థనలతో క్రిస్మస్ వేడుకలు ప్రారంభమయ్యాయి. ప్రపంచ మానవాళి చేసే పాపాలను తన రక్తంతో కడిగేందుకు జన్మించిన ఏసు ప్రభు అందరిని ప్రేమిస్తూ తన భోదనలతో మార్గదర్శకం చేశారన్నారు. ఏసు చూపిన బాటలో మనుషులు నడవాలని సూచించారు. ఏసుక్రీస్తు అభిమానులు చర్చిలకు వెళ్లి దైవ ప్రార్థన చేశారు.

వికలాంగులకు సహాయం చేయండి

ఎన్‌పీఆర్‌డీ జిల్లా అధ్యక్షులు వర్రె బాలకృష్ణ



నవతెలంగాణ-మహబూబాబాద్

క్రిస్మస్ పండుగ సందర్భంగా వికలాంగులకు తోచిన సహాయం చేయాలని ఎన్‌పీఆర్‌డీ జిల్లా అధ్యక్షులు వర్రి బాలకృష్ణ విజ్ఞప్తి చేశారు. బుధవారం క్రిస్మస్ సందర్భంగా ఆయన ఆకాలనీలో ఉన్న క్రిస్మస్ వికలాంగులకు ఆహార పదార్థాలు పంపిణీ చేశారు ఈసందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ దాతలు ఎవరైనా పర్వాలేదు ఉద్యోగస్తులు గాని వ్యాపారస్తులు గాని అన్ని రంగాల్లో ఉన్న వారైనా దాతలు 21 రకాలుగా ఉన్న వికలాంగులకు పండ్లు, పాలు, కూరగాయలు, బట్టలు, డబ్బుల, రూపంలో మీకు తోచిన సహాయం చేయాలని కోరారు. దాతలు 9908462954 పైన తెలిపిన మొబైల్‌నెంబర్‌లో సంప్రదించాలన్నారు. ఈకార్యక్రమంలో .కె.వెంకటేష్, వి.సుధాకర్ తోటి వికలాంగులు మాదాసు నరేష్, పెంద్ర నాగరాజు, బోసేటి రాజులు పాల్గొన్నారు.

ఎస్సై రియాజ్‌ఫాషాకు ఘన సన్మానం

నవతెలంగాణ-గార్ల:

మండల పురుగుల మందుల అసోసియేషన్ అధ్వర్యంలో నూతన ఎస్సైగా ఇటీవల భాధ్యతలు చేపట్టిన ఎస్సై ఎస్‌కే. రియాజ్ పాషాను బుధవారం కలిసి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్సై పాషాకు పుష్పా గుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. మండలంలో శాంతి భద్రతలకు తమవంతు సహకారం అందిస్తామని చెప్పారు. ఈకార్యక్రమంలో అసోసియేషన్ మండల అధ్యక్ష్య, కార్యదర్శులు లింగాల ఉమేష్, దార్నా వీరన్న, సభ్యులు నరేందర్, మనోజ్, విద్యాసాగర్, హరీష్, పంతు, సురేష్, రమేష్ తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జయశంకర్ భూపాలపల్లి-ములుగు
గురువారం డిసెంబర్ 26, 2024

కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ ఆర్థికసాయం

నవతెలంగాణ - ములుగు



ములుగు మండలం మల్లంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త జంగం సురేష్‌యాదవ్ ఇటీవలే వ్యక్తిగత కారణాల వల్ల ఆత్మహత్య చేసుకుని మరణించాడు. బుధవారం బాధిత కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్, పీఏసీఎస్ చైర్మన్ బొక్క సత్తి రెడ్డి, యూత్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఇస్సార్ ఖాన్ పరామర్శించారు. అనంతరం పైడాకుల అశోక్ ఆర్థిక సాయం చేశారు. మంత్రి సీతక్క, కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, యూత్ నాయకులు కార్యకర్తలు గ్రామ కమిటీ నాయకులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

లొంగిపోయిన 'మావో స్వర్ణ' : జిల్లా ఎస్పీ శబరీష్

నవతెలంగాణ- ములుగు

నిషేధిత మావోయిస్టు పార్టీ నేషనల్ పార్క్ ఏరియా కమిటీ సభ్యురాలు స్వర్ణ ఆలియాస్ స్వర్ణక్క జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ సమక్షంలో లొంగిపోయారు. బుధవారం విలేకరుల ముందు స్వర్ణను ఎస్పీ హాజరుపర్చి వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... ఒరిస్సా రాష్ట్రం మల్కాజ్‌గిరి జిల్లా కనిమేల మండలం పొట్టేరు గ్రామానికి చెందిన స్వర్ణ 2000లో కలిమెల ఏరియా కమిటీకి చెందిన కమాండర్ రామన్న ప్రోత్సాహంతో నిషేదిత సిపిఐ మావోయిస్టు పార్టీ లో సభ్యురాలిగా చేరింది. అప్పట్లో నార్త్ తెలంగాణ స్పెషల్ జోనల్ కమిటీ(ఎన్టిఎస్జెడ్సి) సభ్యుడు శెట్టి రాజ పాపయ్య అలియాస్ సోమన్న ప్రొటెక్షన్ టీమ్‌లో చేరి 3 సంవత్సరాలు పార్టీ సభ్యురాలిగా పని చేసింది. అనంతరం గినుగు నరసింహారెడ్డి అలియాస్ జంపన్న ప్రొటెక్షన్ టీమ్ చేరి 5 సంవత్సరాలు లు పార్టీ సభ్యురాలిగా పనిచేసి పలు ఎదురుకాల్పుల్లో పాల్గొంది. ఈక్రమంలో ములుగు జిల్లా వాజేడు మండలం కొంగల గ్రామానికి చెందిన అప్పటి 2006లో నార్త్ తెలంగాణ స్పెషల్



జోనల్ కమి టీ (ఎన్టిఎస్జెడ్సి)లో సోమన్న ప్రొటెక్షన్ టీమ్ కమాండర్ కురసం సాయన్న అలియాస్ జగత్‌ను వివాహం చేసుకుంది. 2008లో ఏరియా కమిటీ సభ్యురాలిగా పదోన్నతి పొందింది. అప్పటి కేంద్ర కమిటీ సభ్యులు యాప నారాయణ అలియాస్ హరిభుషన్, రావుల శ్రీనివాస్ అలియాస్ రామన్నకు ప్రొ టెక్షన్‌గా పని చేసింది. 2015లో వెస్ట్ బస్తర్‌కు బదిలీపై వెళ్లి నేషనల్ పార్క్ ఏరియా కమిటీలో ఏరియా కమిటీ సభ్యురాలిగా చేరి సంద్ర ఎల్ఓఎస్ కమాండం గా 2 సంవ త్సరాలు పనిచేసిందన్నారు. 2017లో నేషనల్ పార్క్ ఏరియా కమిటీ కార్యదర్శిగా ఉన్న తన భర్త సాయన్న అలియాస్ జగత్ గుండం ఎదురుకాల్పుల్లో మృతిచెందగా, స్వర్ణక్క మానసికంగా కుంగిపోయి, ఆరోగ్యం క్షీణించింది. ఆ తరువాత, సంద్ర ఎల్ఓసి కమాండర్ పదవి నుంచి నేషనల్ పార్క్ ఏరియా కమిటీ జనతన సర్కార్ అధ్యక్షురాలిగా 2 సంవత్సరాలు వ్యవహరించింది. 2019 నుండి ఇప్పటి వరకు కృషి విభాగం (వ్యవసాయం) అధ్యక్షురాలిగా కొనసాగుతోంది. ప్రస్తుతం నిషేదిత సిపిఐ మావోయిస్ట్ పార్టీ భవిష్యత్‌లో మనుగడ సాగించే అవకాశం లేదని, మావోయిస్ట్ పార్టీ సిద్ధాంతాలు అర్ధ రహితమని తెలుసుకుంది. కుటుంబంతో కలిసి ప్రశాంతమైన జీవితాన్ని గడపాలని నిర్ణయించుకొని ములుగు జిల్లా పోలీసుల ఎదుట బుధవారం లొంగిపోయింది. అజ్ఞాతంలో ఉన్న మిగతా మావోయిస్ట్ పార్టీ నాయకులు, పార్టీ సభ్యులు పోలీసుల ఎదుట లొంగిపోవాలని ఎస్పీ తెలిపారు. లొంగిపోయిన వారికి ప్రభుత్వపరంగా పునరావాసం కలిపించి, అన్ని విధాలుగా అండగా ఉంటామని తెలిపారు. ఇన్‌చార్జి ఓఎస్డి, ములుగు డీఎస్పి ఎన్ రవీందర్, సిఆర్పిఎఫ్ 39 బిఎన్ అసిస్టెంట్ కమాండెంట్ ఎం శ్రీనివాస్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మంత్రి శ్రీధర్‌బాబు పరామర్శ

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలంలో మంత్రి డి శ్రీధర్‌బాబు మంగళవారం రాత్రి పర్యటించారు.సింగల్‌విండో మాజీ చైర్మన్ బాపురెడ్డి కోడలు మడక తేజస్విని, ఒడేటి లచ్చి రెడ్డి,బ్రాహ్మణపల్లి గ్రామంలో వెంకమ్మ, సముద్రాల కమలమ్మ ఇటీవల మృతిచెందగా బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. మహాదేవ పూర్ మండలంలో మేషనేని లక్ష్మికర్‌రావుకు ఇటీవలే యాక్సి డెంట్ కాగా, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎరవెల్లి చంద్రయ్య అనారోగ్యంతో ఉండగా వారిని పరామర్శించారు. కాళేశ్వరం గ్రామంలో మాజీ ఎంపిటిసి భర్త మాచర్ల సారయ్య ఇటీవల మృ తిచెందగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. కుదురపల్లిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ఉపసర్పంచ్ దొడ్ల అశోక్‌కు చెయ్యి ఫ్యాక్చర్ కాగా పరామర్శించారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ రాణిబాయ్, మాజీ జెడ్పిటిసి గుడాల అరుణ శ్రీని వాస్, సహకార బ్యాంకు చైర్మన్ సల్ల తిరుపతిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాబు, పార్టీ మండల అధ్యక్షులు అక్బర్ ఖాన్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బందెల సత్యమ్మ మాజీ ఎంపి టిసి ఆకుతుల సుధాకర్, తదితరులు ఉన్నారు.

వాజ్‌పేయ్‌ని ఆదర్శంగా తీసుకోవాలి

నవతెలంగాణ-చిట్యాల

మాజీ ప్రధాని భారతరత్న అవార్డు గ్రహీత అటల్ బిహారి వాజ్‌పేయీ దేశ ప్రజలు ఆదర్శంగా తీసుకో వాలని బీజేపీ మండల అధ్యక్షులు గొల్ల వెంకటేష్ గౌడ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రధాన కూ డలి వద్ద వాజ్పేయి 100వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. బుర్ర వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ భారతదేశ కోసం ఆయన జీవితాన్ని అంకితం చేశారని అన్నారు. మూడుసార్లు ప్రధానమంత్రిగా చేసిన ఘనత దక్కించ్చుకున్నారని అన్నారు. బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల రఘు, సీనియర్ నాయకులు, ఉపాధ్యక్షులు గజనాల రవీందర్, శ్రీహరి, శ్రీకాంత్, మహేష్, రాకేష్ ప్రభాకం, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

మంగపేట : భారత మాజీ ప్రధాని, భారతరత్న, వాజ్‌పేయి జయంతిని బుధవారం మంగపేట మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో బీజేపీ మండల మండల కార్యదర్శులు నిడదవోలు శ్రీనివాస్, బోల్లి కొండ సాంబయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. బీజేపీ మండల సీనియర్ నాయకులు రామిడి సురేష్ పటేల్ మాట్లాడుతూ దేశ ప్రజల సంక్షేమం కోసం కషి చేసిన వాజ్‌పేయి ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయుడని కొనియాడారు. అనంతరం కస్తూర్బా వృద్ధాశ్రమంలో పండ్లు పంపిణీ చేశారు. మాజీ ఎంపీటీసీ ఎర్రావుల నర్స క్క, నాయకులు గూడా యాదగిరి, బూత్ అధ్యక్షులు, మే నుగు తిరుపతి, గోవిందు, రాంబాబు, కర్రి శ్రీనివాస్, జాడి సమ్మక్క, శ్యామ్, తదితరులు పాల్గొన్నారు.

టేకుమట్ల : వాజపేయి జయంతి సందర్భంగా బుధవారం టేకుమట్ల మండల బీజేపీ ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించారు. మండల అధ్యక్షుడు దేశెట్టి గోపాల్ మాట్లాడుతూ... దేశ భక్తి , నైతిక విలువలకు నిలువెత్తు రూపం వాజ్‌పేయీ అన్నారు. నైతిక విలు వలకు కట్టుబడి తృణప్రాయంగా ప్రధాని పదవిని వదు లుకున్న గొప్ప నాయకుడని అన్నారు. గ్రామాలకు రహ దారులు, స్వర్ణ చతుర్భుజితో ప్రధాన నగరాలకు హై వే లతో మౌలిక సదుపాయాల కల్పనకి నాంది పడిందని, పోఖ్రాన్ అణు పరీక్షలతో భారత శక్తిని ప్రపంచానికి చా టారని అన్నారు. మండల ప్రధాన కార్యదర్శి గుర్రపు నాగరాజు, శక్తి కేంద్ర ఇన్‌చార్జి నాంశాని రమేష్, అమిరి శెట్టి రమేష్, బూత్ అధ్యక్షులు రాజేందర్, సుదర్శన్, అశోక్, పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



మైనార్టీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

- టీఎస్ మిస్స జిల్లా అధ్యక్షులు లాల్ మహమ్మద్
- జిల్లా ప్రధాన కార్యదర్శి అసద్ మొయినుద్దీన్

నవతెలంగాణ - ములుగు

మైనార్టీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని టీఎస్ మిస్స జిల్లా అధ్యక్షులు లాల్ మహమ్మద్, జిల్లా ప్రధాన కార్యదర్శి అసద్ మొయినుద్దీన్ అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలోని టీఎస్ మిస్స కార్యాలయంలో తెలంగాణ స్టేట్ మైనార్టీ ఎంప్లాయిస్ సర్వీస్ అసోసియేషన్ జిల్లా నూతన కమిటీ ఎన్నికలు బుధవారం జరిగాయి. ఎన్నికల అధికారిగా టీఎస్ మిస్స రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ సర్వర్ అహ్మద్ నిర్వహించారు. 9 మండలాలకు చెందిన ముస్లిం మైనార్టీ ఉద్యోగ ,ఉపాధ్యా యులు వివిధ శాఖలలో పనిచేస్తున్న మైనారిటీలు పాల్గొని సమస్యలు వివరించి భవిష్యత్తు కార్యాచరణ గురించి చర్చించారు. అనంతరం 35మందితో నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా సయ్యద్ ఖాలీద్ హుస్సేన్, సయ్యద్ ష ఫైసల్ హుస్సేన్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా, అడ్వైజర్‌గా ఎండి రఫీక్, జిల్లా అధ్యక్షులుగా ఎండి లాల్‌మహమ్మద్, జనరల్ సెక్రెటరీగా ఎండి మక్బూల్ పాషా, అడిషనల్ జనరల్ సెక్రెటరీగా సయ్యద్ అసద్ మొయినుద్దీన్, ట్రెజరర్‌గా ఎండీ తాజుద్దీన్, అసోసియేట్ ప్రెసిడెంట్‌గా ఎండీ నయీముద్దీన్, వైస్ ప్రెసిడెంట్‌గా ఎండి నదీమ్‌ఖాన్ వైస్ ప్రెసిడెంట్‌గా సయ్యద్ హర్షద్, ఆర్గనైజింగ్ సెక్రెటరీగా ఎండి యూసుఫ్‌పాషా, వైస్ ప్రెసిడెంట్‌గా ఆసరా సుల్తానా, సెక్రెటరీగా జీనత్ సుల్తానా, ఆర్గనైజేషన్ సెక్రెటరీగా ఎండి అబ్దుల్ రహీంను, తదితరులను ఎన్నుకొన్నారు.

మారోజు వీరన్న ఆశయాలు కొనసాగించాలి

- ఇండియా సంయుక్త రాష్ట్రాల కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి దైద వెంకన్న

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

మారోజు వీరన్న ఆశలను కొనసాగించాలని ఇండియా సంయుక్త రాష్ట్రాల కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి దైద వెంకన్న తెలిపారు. బుధవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని పెంచికలపేట అమరవీరుల స్థూపం వద్ద (హనుమాన్ దేవాలయం) సిపియుఎస్ఐ పార్టీ 26వ వారోత్సవాలను భూపాలపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కార్యదర్శి వావిలాల లక్ష్మణ్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా దైద వెంకన్న హాజరై మాట్లాడుతూ... 1998 డిసెంబర్ 25న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ మనుధర్మ శాస్రాన్ని దగ్ధం చేసిన రోజున సిపియుఎస్ఐ పార్టీ (దళిత బహుజన శ్రామిక విముక్తి) ఆవిర్భవించిందని అన్నారు. అంతకంటే ముందు మెరికేల్లాంటి విప్లవ వీరులను యదన్న, స్వరూపక్కతో పాటు రమేషన్న, రంగన్న, గోపన్న, కంబాలన్న, నవీనన్న, అనితక్క, జ్యోతక్క, మహేష్, సూర్యమన్నాలతో పాటు 150మంది అమరులయ్యారన్నారు. మారోజు వీరన్న



నేతృత్వంలో కుల వర్గ పోరాటాలు జరిగాయని అన్నారు. దేశంలో మొట్టమొదటి సారిగా కుల సంఘాలను ఏర్పాటు చేసి కులవర్గ పోరాట సిద్ధాంతానికి పునాది వేసింది మారోజు వీరన్న అన్నారు. నేడు కుల సంఘాల మనుగడకి కారణం మారోజు వీరన్న మాత్రమేనని తెలిపారు. ఆ సంఘాలు బూర్జవసంస్క తిలో కొట్టుమిట్టాడుతున్నాయని అన్నారు. మారోజు వీరన్న స్ఫూర్తితో మా వాడాలో మా రాజ్యం సబ్బండా కులాలకు రాజ్యాధికారం కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ఈనెల 25 నుండి 31 వరకు పార్టీ ఆవిర్భావ దినోత్సవాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దారకొండ శంకర్, దళిత బహుజన రాజ్యాధికార కన్వీనర్ జాడిగట్టన్న, కార్మిక సంఘం కన్వీనర్ బుర్రి కుమారస్వామి, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

శాంతికి ప్రతిరూపం ఏసు : ఎన్ఎస్‌యూఐ

నవతెలంగాణ - ములుగు

మంత్రి దనసరి అనసూయ(సీతక్క) ఆదేశాలమేరకు జిల్లా అధ్యక్షులు-పైడాకుల అశోక్ సూచనలమేరకు బుధవారం వెంకటా పూర్(రామప్ప) మండల కేంద్రంలోని చర్చ్ లో క్రిస్టమస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎన్ ఎస్ యూఐ జిల్లా అధ్యక్షులు మామిడిశెట్టి కోఠి హాజరై,కేక్ కట్ చేసి, క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపారు. చర్చి అభివృద్ధికి తమవంతు ఆర్థికసాయం చేస్తానన్నారు. అనంతరం చర్చ్ పాస్టర్లు,క్రైస్తవ సోద రులు కలిసి కోటిని సన్మానం చేశారు. యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వంచ రిషికేష్‌రెడ్డి, యూత్ నాయకులు మేకల రాజేష్,బూస గణేష్, రెడ్డి శ్రీధర్, మంద సురేష్, రాహుల్, చర్చ్ పాస్టర్లు పాల్గొన్నారు.

మేడారంలో దొంగల హల్ చల్

నవతెలంగాణ -తాడ్వాయి

మేడారంలో బుధవారం కావడంతో భక్తులు కిక్కిరిసిపోయారు. వనదేవతల దర్శనానికి రెండు తెలుగు రాష్ట్రాల నుండే కాకుండా వివిధ రాష్ట్రాల అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఇదే అదును చూసి దొంగలు హల్‌చల్ సృష్టిస్తున్నారు. మేడారం గద్దెల ప్రాంగణంలో భక్తుల పర్స్‌లు కొట్టే శారు. చోరీలకు పాల్పడుతున్నారు. ఇందులో మహిళలు సైతం ఉన్నారు. గద్దెల ప్రాంగణంలో, జంపన్న వాగు వద్ద భక్తుల పర్సులు, చరవాణులు ఎత్తుకెళ్తున్నారు. మొక్కులు చెల్లించే క్రమంలో బంగారు గొలుసులు అపహరించేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. బాధితులు పోలీసులకు ఫిర్యాదు, వారి ఫోటోలను వా ట్సప్ గ్రూపులలో విడుదల చేశారు. వారి ఆచూకీ కనపడితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. వనదేవతల దర్శనానికి వచ్చే భక్తులు జాగ్రత్తగా ఉండాలని పోలీసులు సూచించారు. అధికారుల ఆదేశాల మేరకు తాడ్వాయి ఎస్సై శ్రీకాంత్ రెడ్డి భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఇలాంటి దొంగతనాలు జరగకుండా సిసి కెమెరాల్లో పరిశీలిస్తున్నారు.

ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే పండుగ క్రిస్మస్

యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణీ

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని గ్రేటర్ కార్పొరేషన్ పరిధిలోని అర్వపల్లి, బైరంపల్లి ,సిదాపూర్ గ్రామాల క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ సందర్భంగా దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం వరుణ్, జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు జట్టి యుగంధర్ మాట్లాడుతూ క్రిస్మస్ ఒక ప్రాంత పండుగ కాదు ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే పండుగ క్రిస్మస్ శాంతి ప్రేమ, సౌభ్రాతృత్వం మానవత్వం చాటే పవిత్రమైన పండగ అని అన్నారు. ఈ కార్యక్రమంలోనియోజకవర్గ అధ్యక్షులు ఆవుల పవన్ కళ్యాణ్, హసనపర్తి మండలం అధ్యక్షులు వీర సుధాకర్, మండల ప్రధాన కార్యదర్శి రుద్రాల అనిల్, యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు జట్టి యుగెందర్, చల్లా సుమంత్, రాహుల్ వంశీ కిరణ్ జంగిలి, తదితరులు పాల్గొన్నారు.





క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-హసన్‌పర్తి

హనుమకొండ సుబేదారిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో హసన్‌పర్తి మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రిస్మస్ వేడుకల్లో బుధవారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు నందిపాక భాస్కర్, హనుమకొండ జిల్లా ఎస్సీ సెల్ సెక్రెటరీ ఎర్ర ప్రకాష్, కలకోట్ల భూషణ్, హసన్ పర్తి మండల ఉపాధ్యక్షులు మంద రాజు, జయగిరి గ్రామ శాఖ అధ్యక్షులు రామంచ ప్రభాకర్, 66వ డివిజన్ కాంగ్రెస్ నాయకులు మేకల ఆనంద్, 65వ డివిజన్ కాంగ్రెస్ నాయకులు అశోక్,పుట్ట కష్ణస్వామి, జయగిరి గ్రామ కాంగ్రెస్ నాయకులు పోగుల రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.



చర్చిల్లో పండ్ల పంపిణీ

నవతెలంగాణ-భీమదేవరపల్లి

మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కుల అనిల్ యాదవ్ ఆధ్వర్యంలో ముల్కనూర్ లోని చర్చిల్లో స్వీట్లు పండ్లు పంపిణీ చేశారు. క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చిటుకూరి అనిల్, యువజన కాంగ్రెస్ నాయకులు అరవింద్‌గౌడ్, శ్రీకాంత్, కైసర్ నిఖిల్, ప్రశాంత్, నితిన్, తరుణ్, కిషన్‌కుమార్, జగన్, అంజి, జైపాల్, చందు పాల్గొన్నారు.



పునీత ఆంథోనీ చర్చిలో క్రిస్మస్ వేడుకలు

నవతెలంగాణ-హసన్‌పర్తి

మండలంలోని 2వ డివిజన్ వంగపహాడ్‌లో పునీత ఆంథోని చర్చిలో జెరోమ్ ఫాదర్ ఆధ్వర్యంలో బుధవారం క్రిస్మస్ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తాటికొండ జోసెఫ్ ఫాదర్ హాజరయ్యారు. జోసఫ్ ఫాదర్ ప్రార్ధనలు వాక్య బోధనలు నిర్వహించారు. తదనంతరం ఫాదర్ జెరోం మాట్లాడుతూ యేసు క్రీస్తు బోధనలు విశ్వ మానవాళికి మార్గదర్శకమన్నారు. కార్యక్రమంలో బాలశౌరి ఫాదర్ జోసఫ్ ఫాదర్ ఉపదేశి స్వామి సంఘ అధ్యక్షులు దోమకోర్నేల్,కిషోర్, ప్రసాద్, మురళి, విజయ్ కుమార్, దేవయ్య, శారద, ఆనందం, సంఘ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

సొంత ఖర్చులతో క్రిస్మస్ వేడుకలు

నవతెలంగాణ-సంగెం



మండలంలోని మొండ్రాయి గ్రామానికి చెందిన లక్కరాజు సొంత ఖర్చులతో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. వృత్తిపరంగా తను ఒక తాపీ మేస్త్రి. సొంతంగా చర్చికి తన ఇంట్లో కొంత స్థలం ఏర్పాటు చేసి ప్రతి వారం పలువురికి తన బోధనలను వినిపిస్తూ క్రిస్మస్ రోజున గ్రామంలోని వివిధ ప్రముఖులను, చుట్టుపక్క వారిని భోజనాలను ఏర్పాటు చేశాడు. అందరి మన్ననలు పొందుతూ తాను పెట్టే ఖర్చులు ఎవరి దగ్గర నుండి ఏ సంస్థల నుండి డబ్బులను ఆశించకుండా సంవత్సరం మొత్తం సంపాదించిన దాంట్లో కొంత భాగం భగవంతుని సేవలో సేవకు ఖర్చు చేస్తూ క్రిస్మస్ వేడుకలను ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహిస్తున్నాడు. ఈ కార్యక్రమానికి ట్రస్మా జిల్లా ఉపాధ్యక్షులు రత్న విద్యాలయం కరస్పాండెంట్ ప్రిన్సిపల్ మచ్చిక వెంకటేశ్వర్లు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా జరుపుతున్న యేసుప్రభు జన్మదిన వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి తనను ముఖ్య అతిథిగా పిలవడం ఎంతో సంతోషకరంగా ఉన్నదన్నారు. సొంత ఖర్చులతో క్రిస్మస్ వేడుకలను నిర్వహించడంతో పాటు ప్రతి వారం పలువురికి బోధనలను చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్న లక్కరాజును సభా ముఖంగా అభినందించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు సమ్మయ్య, వీరమల్లు, వీరస్వామి, తదితరులు పాల్గొన్నారు.

క్రీస్తు బోధనలు ఆచరణీయం

- పాస్టర్ సిహెచ్ డేవిడ్

నవతెలంగాణ-సంగెం



మండలంలోని గవిచర్ల గ్రామంలో, బేడబుడగ జంగాల కాలనీలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. రెవరెండ్ పాస్టర్ సిహెచ్ డేవిడ్ మాట్లాడుతూ క్రీస్తు బోధనలు ఆచరణీయం యేసుక్రీస్తు లోక రక్షకుడని ఆయన చూపిన మార్గంలోనే మనమంతా నడవాలని, క్రీస్తు లో దయ, కరుణ, జాలి, శాంతి, సమాధానం, సంతోషం, ప్రజలందరికీ తెలుపుటకు మాదిరి జీవితాన్ని చూపించాడని అన్నారు. ముఖ్యఅతిథిగా సైకాలజిస్ట్ బొజ్జ సురేశ్ హాజరై మాట్లాడుతూ క్రిస్మస్ అంటే పేదలను ఆదుకోవడం, మన సంపాదనలో ఉన్నంతలోనే పేద ప్రజలకు సాయం అందించడం అన్నారు.అనంతరం దుప్పట్ల పంపిణీ చేశారు.కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దొనికెల రామ,సొలోమోను, కార్తీక్, రాజు, రాజశేఖర్ ,కళ్యాణ్ రాజు, కుమారస్వామి, శంకర్, చిన్నపిల్లలు, మహిళలు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు. మండలంలోని అన్ని గ్రామాలలో వివిధ సంఘాలకు చెందిన చర్చిలలో ప్రార్థనలు మిన్నంటాయి.

టిబెటన్ సమస్యల మీద యూత్ కాంగ్రెస్ బైక్ యాత్ర

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



టిబెటన్ సమస్యల మీద యూత్ కాంగ్రెస్ చేపట్టిన బైక్ యాత్రలో భాగంగా బుధవారం హన్మకొండ నగరానికి చేరుకున్న బైక్‌యాత్ర హనుమకొండలోని టిబెటన్ లు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ యాత్ర మొత్తం 35 రోజులు ఉంటుందని మొత్తం 22 రాష్ట్రాల్లో పర్యటించనున్నారని అందులో భాగంగా తెలంగాణలోని హన్మకొండ హైదరాబాద్ పర్యటించి టిబెటన్ వారి వారి సమస్యల మీద వారి హక్కుల మీద పోరాటం చేస్తూ ఫ్రీ టిబెటన్ కావాలని చెప్పి వారి పిల్లలకు మంచి విద్య సౌకర్యాలు అందించాలని అనేక సమస్యల మీద దేవాలయాల పరిరక్షణకై కోసం టిబెటన్ యూత్ కాంగ్రెస్ డిమాండ్ చేశారు అంతేకాకుండా టిబెటన్ వారికి ఉన్న సమస్యల హనుమకొండ కాంగ్రెస్ పార్టీ తరఫున వారికి కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతు ఇస్తున్నామని వారి బైక్ యాత్రను విజయవంతం చేయాలని ప్రభాకర్ అన్నారు.



ఏసు మార్గమే శాంతి మార్గం

నవతెలంగాణ-హసన్‌పర్తి

ఏసుప్రభు మార్గమే శాంతి మార్గమని హసన్‌పర్తి మండల కాంగ్రెస్ అధ్యక్షులు పోరెడ్డి మహేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం హసన్‌పర్తి మండలం పెంబర్తి గ్రామంలో బుధవారం క్రిస్మస్ సందర్భంగా బిలీవర్ చర్చిలో దుప్పట్లు పంపిణీ చేశారు.అనంతరం క్రిస్మస్ క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు.ఈ వేడుకల్లో ఆత్మకూర్ మార్కెట్ వైస్ చైర్మన్ తంగెళ్లపల్లి తిరుపతి,మండల కాంగ్రెస్ అధ్యక్షులు పోరెడ్డి మహేందర్రెడ్డి, కాంగ్రెస్ నాయకులు వట్టే శ్రీనివాస్‌రెడ్డి, బండ చంటి రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు వీర సుధాకర్, ఫాదర్ జయకిశోర్, శోభరాణి, సంఘస్తులు నాగరాజు, రాజకుమారి, సౌరం రూబెన్, రాజు పాల్గొన్నారు.



భారత రాజకీయాల్లో భీష్మ పితామహుడు వాజ్‌పాయ్

మాజీ ఎంపీటీసీ కుడికాల శ్రీధర్

నవతెలంగాణ-పర్వతగిరి

భారత రాజకీయాల్లో భీష్మ పితామహుడు వాజ్‌పాయ్ అని చింత నెక్కొండ మాజీ ఎంపీటీసీ కుడికాల శ్రీధర్ అన్నారు. గ్రామంలో బుధవారం మాజీ ప్రధానమంత్రి, భారతరత్న అటల్ బిహారీ వాజపేయి జయంతి సందర్భంగా వాజ్‌పాయ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 1996లో తొలిసారి ప్రధానమంత్రి అయ్యారని, ఈ క్రమంలో అణు పరీక్ష,రోడ్లు,కార్గిల్ యుద్ధంలో విజయం, పలు సంస్కరణలు చేసి దేశానికి సేవ చేసిన ఘనుడని కొనియాడారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు వీరారపు పిచ్చిరెడ్డి, ఎడెల్లి సుధాకర్, బత్తిని దేవేందర్, తవుడోజు సాంబయ్య ,బొల్లం రాజారామ్, పిల్లల రాములు, నాగేశ్వర్, గొర్ల రాములు, కుమార్, దేవేందర్, రాజు, వీరన్న, శ్రీను పాల్గొన్నారు.

పర్వతగిరి మండల కేంద్రంలో బుధవారం భారత మాజీ ప్రధాని,భారత రత్న ఏబీ వాజపేయి జయంతి సందర్భంగా బిజెపి, వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు పట్టాపురం ఏకాంతం ఆధ్వర్యంలో వాజ్‌పాయ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు కుడికాల శ్రీధర్, అసావత్ వినోద్ నాయక్, ఎస్టీ సెల్ రాష్ట్ర కమిటీ సభ్యులు, చీమల బిక్షపతి యాదవ్, రంగు కుమారస్వామి, గూడ నరేందర్ వర్మ, ఏనుగల్ బూత్ అధ్యక్షులు తొర్రి లక్ష్మణ్ యాదవ్, వక్కల రాజు, కూరపాటి వెంకటేశ్వర్లు, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

కాశిబుగ్గ : మాజీ ప్రధాని స్వర్గీయ అటల్ బిహారీ వాజ్ పాయ్ శతజయంతి వేడుకలు బుధవారం ఓసిటిలోని బిజెపి రాష్ట్ర నాయకుడు, వరంగల్ అర్బన్ కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్‌రావు క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు వాజ్‌పాయ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎర్రబెల్లి ప్రదీప్‌రావు మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు ఆరూరి రమేష్, కొండేటి శ్రీధర్, జిల్లా మాజీ అధ్యక్షుడు ఎడ్ల అశోక్‌రెడ్డి, నాయకులు వన్నాల వెంకట రమణారెడ్డి, మల్లాడి తిరుపతిరెడ్డి, గాడేపెల్లి రాజేశ్వర్, కందిమల్ల మహేష్, తదితరులు పాల్గొన్నారు.

28న సీపీఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీల విలీన సభను జయప్రదం చేయండి

నవతెలంగాణ-మహబూబాబాద్



డిసెంబరు 28న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే రెండు సీపీఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ పార్టీల విలీన సభను జయప్రదం చేయాలని సీపీఐఎంఎల్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మండల వెంకన్న కోరారు. బుధవారం మహబూబాబాద్ పట్టణంలోని బట్టు అంజయ్య స్మారక భవనం కార్యాలయంలో పోస్టర్లు ఆవిష్కరించారు. చేయాలని కోరారు ఈసందర్భంగా మాట్లాడుతూ ప్రజలు, ప్రజాస్వామికవాదులు, రెండు న్యూడెమోక్రసీ పార్టీల కార్యకర్తలని ఈనెల 28న జరిగే సభకు హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి బండారి ఐలయ్య, జిల్లా నాయకులు హలావత్ లింగన్న, నందగిరి వెంకటేశ్వర్లు, గుజ్జు దేవేందర్ సామ పాపయ్య, బట్టు చైతన్య, బోనగిరి మధు, తెలబోయిన లక్ష్మయ్య పర్వత కోటేష్, ఎండీ.జబ్బార్, తెలబోయిన కృష్ణ, మురళీ, సుస్మంత్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



క్రిస్మస్ వేడుకల్లో దుప్పట్లు పంపిణీ

నవతెలంగాణ-నడికూడ

మండలంలోని కౌకొండ గ్రామంలో కాంగ్రెస్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో క్రిస్మస్ పండుగ సందర్భంగా కుల మతాలు అనే భేదాలు లేకుండా అందరూ సమా నమే అని తెలుపుటకు సిఎస్ఐ చర్చ్‌లో 50 కుటుంబాలకు దుప్పట్లు అంద జేశారు. ఈ కార్యక్ర మంలో కౌకొండ చర్చి పాస్టర్ తేజ్ దీప్, కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షులు మేకల చిరంజీవి, సీనియర్ నాయకులు పేర్వాల భాస్కర్, ధర్మల సదానందం, ముక్కెర సురేష్, అల్లే తిరుపతి, మేడిపల్లి రవి, మోర్తల రాజు, మేకల రఘుపతి, యూత్ ముఖ్య నాయకులు చుక్క పార్ధు, పూరెల్ల అనిల్ పాల్గొన్నారు.



వాజ్‌పేయ్‌కి 'కొండేటి' ఘన నివాళులు

నవతెలంగాణ-వర్ధన్నపేట

అటల్ బిహారి వాజ్‌పేయి జయంతి సందర్భంగా వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద అయన చిత్ర పటానికి ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్ పూలమాల వేసి నివాళు లు అర్పించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేసారు.ఈ కార్యక్రమంలో పట్టణం అధ్యక్షులు పెద్దురి రాజు, రాష్ట్ర నాయకులు వన్నాల వెంకటరమణ, ప్రధాన కార్యదర్శి గాడిపెల్లి రాజేశ్వరావు, జిల్లా ఉపాధ్యక్షులు కొండేటి సత్యం, మాజీ ఎంపీటీసీ మోడెం కుమారస్వామి, మైస రాము, ఐత రవికుమార్, దేవేందర్‌రావు, గిరిప్రసాద్, నజీర్, నరేష్, పండు, తేజ్య నాయకులు, కొండేటి రాజు తదితరులు పాల్గొన్నారు.



కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

నవతెలంగాణ-శాయంపేట

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి చైతన్యవంతులను చేయాలని బిజెపి జిల్లా ఎన్నికల ఇంచార్జ్ మొగిలి అన్నారు. మండలంలోని మైలారం గ్రామంలో బుధవారం బూత్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బూత్ అధ్యక్షుడిగా శ్రీరాముల తిరుపతి, ప్రధాన కార్యదర్శిగా నూనె శ్రీకాంత్, పల్లెబోయిన తిరుపతి, కుక్కల వేణు, నూనె వెంకటేష్, కౌటం శివ, మస్కే దిలీప్‌లను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో నాయకులు రాయరాకుల మొగిలి, నరహరిశెట్టి రామకష్ణ, ఉప్పు రాజు, కడారి చంద్రమౌళి, తిరుపతి, విక్రం, రమేష్ పాల్గొన్నారు.

షరతులు లేకుండా వ్యవసాయ కూలీలకు రూ.12 వేలు ఇవ్వాలి

నవతెంగాణ-బయ్యారం:

ఎన్నికల సమయంలో వ్యవసాయ కూలీలకు ఇస్తానన్న రూ.12 వేలను వారికి ఎలాంటి షరతులు లేకుండా వెంటనే అందజేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మండ రాజన్న డిమాండ్ చేశారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రెక్కల కష్టం మీద బతుకులు ఈడుస్తున్న వ్యవసాయ కూలీలకు ఎన్నికల సమయంలో ఆశచూపి వారి ఓట్లతో అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి సంవత్సర కాలం అయినా ఇచ్చిన హామీని అమలు చేయ లేదని విమర్శించారు. ఆ హామీని అమలు చేయడానికి అనేక కొర్రీలు పెడుతుందని ఆరోపించారు. మొదట రెండు దఫాలుగా ఇస్తామని ప్రకటించారని, ఇప్పుడు ఉప ముఖ్యమంత్రి జాబ్ కార్డులు ఉన్నవారికే అదికూడా వంద రోజుల పనిచేసిన వారికే ఇస్తామని కుంటిసాకులు చెపుతున్నారన్నారు. సన్న కారు రైతులకు రైతు భరోసా లేదని, యంత్రాల వల్ల కూలీలకు పనులు తగ్గిపోయాయని, మరో వైపు కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే ప్రయత్నాలు చేస్తున్నదన్నారు.. ఈపరిస్థితుల్లో ఇచ్చిన హామీ మేరకు వ్యవసాయ కూలీలకు రూ.12 వేలు ఇవ్వకుండా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం చర్యలకు ఉపక్రమింస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం వంద రోజుల పనిని 50, 60 రోజులకు మించి పని కల్పించడం లేదని, ఒక వైపు 12 వేలకు వంద రోజుల పని చేస్తేనే ఇస్తామంటున్నారని, ఇది చివరకు కూలీలకు అన్యాయం చేయడమే అని విమర్శించారు. లబ్ధి దారులను కుదించలానే ప్రభుత్వ నిర్ణయం సరికాదన్నారు.

మనుస్మృతి ప్రతులు దగ్ధం..

నవతెలంగాణ-కేసముద్రంరూరల్:

కేసముద్రం అంబేద్కర్ సెంటర్‌లో కేవీపీఎస్ ఆధ్వర్యంలో మనుస్మృతి ప్రతులను దగ్ధం చేశారు. కేవీపీఎస్ మండల కన్వీనర్ ఎల్లయ్య మాట్లాడుతూ 25 డిసెంబర్ 1927లో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ మనస్మృతి గ్రంథాన్ని దగ్ధం చేసిన రోజు పురస్కరించుకొని బుధవారం కేసముద్రం మండల కేంద్రం అంబేద్కర్ సెంటర్‌లో మనస్మృతి ప్రతులు కాల్చుతున్నామని, కుల వివక్ష, స్త్రీలపై వివక్ష అంటరానితనం కొనసాగడానికి మనస్మృతులు కారణమని, అంబేద్కర్ వాటిని దగ్ధం చేశామన్నారు. ఈకార్యక్రమంలో గుగులోతు కేశ్యా, గుతూప. సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

వాజపేయి సేవలు చిరస్మరణీయం

నవతెలంగాణ- పెద్దవంగర:

భారత రత్న, దివంగత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమని బీజేపీ మండల అధ్యక్షుడు బొమ్మెరబోయిన సుధాకర్ యాదవ్ అన్నారు. వాజపేయి శతజయంతి వేడుకలను బుధవారం చిట్యాల గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా బీజేపీ శ్రేణులు వాజ్‌పేయి ఫ్లెక్సీకి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నవభారత నిర్మాణానికి బాటలు వేసిన గొప్ప రాజనీతిజ్ఞుడు వాజపేయి అని కొనియాడారు. బీజేపీ కార్యకర్తలు వాజపేయిని ఆదర్శంగా తీసుకొని, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో బూత్ అధ్యక్షుడు దేశెట్టి వెంకటనారాయణ, వెంకన్న, మల్లయ్య, భిక్షపతి, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

జిల్లా మూడవ మహాసభల కరపత్రాలు ఆవిష్కరణ



నవతెలంగాణ-లింగాల ఘనపురం

మండల కేంద్రంలో స్టేషన్‌ఘన్‌పూర్‌లో ఈనెల 27, 28 తేదీలలో జరుగనున్న జనగామ జిల్లా మూడవ మహాసభ కరపత్రాలను బుధవారం ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) పార్టీ మండల కార్యదర్శి బొడ్డు కరుణాకర్, మండల కమిటీ సభ్యులు కోసంగి శంకరయ్య , తూటి దేవదానం ఎండీ.అత్యా సుల్తానా మబ్బు ఉప్పలయ్య కడారి శ్రీను, సాధుల కళమ్మ, రాపోలు సమ్మయ్య, దుర్గి బాబు, నక్క ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

పౌరాణిక నాటకానికి కళాకారుల ఎంపిక

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలం లోని నెల్లుట్ల గ్రామ సమీపంలో శ్రీనివాస్ నగర్ కాలనీలో నెల్లుట్ల ఫౌండేషన్ కళాపీఠం నిర్వహించబోతున్న శ్రీ కృష్ణ రాయభారం పౌరాణిక నాటకానికి పాత్రల ఎంపికలకై బుధవారం శ్రీనివాస్‌నగర్, ఎన్ఆర్ఆర్ భవన్‌లో ఏర్పరచిన ఆడిషన్ నందు తుది ఎంపిక కాబడిన కళాకారులతో ఫౌండేషన్ వ్యవస్థాపకులు నెల్లుట్ల రవీందర్ రావు, జనగామ కృష్ణ రాయభారం నాటకానికి ఎంపికైన రంగస్థల కళాకారులు, నంచర్ల వైకుంఠం, ఆంజనేయ శర్మ వెంకటేశ్వర్లు, దొర్నాల సురేందర్, రాజు, సుధాకర్ నర్సిరెడ్డి భానుమూర్తి మూర్తి మొదలగు సుప్రసిద్ధులు ప్రముఖ పాత్రలు వేయనున్నారని బాధ్యులు తెలిపారు.



వాజ్‌పేయ్ సేవలు మరువలేనివి

నవతెలంగాణ-దామెర

దేశానికి వాజ్‌పేయ్ చేసిన సేవలు మరువలేనివని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పెసరు విజయచందర్‌రెడ్డి అన్నారు. బుధవారం దామెర మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు జంగిలి నాగరాజు ఆధ్వర్యంలో అటల్ బిహారీ వాజ్‌పేయ: జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బస్టాండ్ సెంటర్లో చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విజయ చందర్‌రెడ్డి మాట్లాడుతూ వాజ్‌పేయ్ చేసిన సేవలు దేశానికి ఎవరు చెరుపలేనివని,దేశం కోసం కలలు గన్న దార్శనికుడు వాజ్‌పేయ్ అన్నారు. సుపరిపాలనను పరిచయం చేసిన నాయకుడు ఆయన అన్నారు. తన జీవితాన్ని భరతమాత సేవకి అంకితం ఇచ్చిన దేశభక్తుడు అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జంగిలి నాగరాజు, హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు గురజాల శ్రీరామ్ రెడ్డి, ముత్యాల శ్రీనివాస్, మాదారపు రతన్ కుమార్, గన్ను సతీష్, వేల్పుల రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మంద హెచ్చు కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలి

సంస్కృతిక సారథిలో ప్రాధాన్యత ఇవ్వాలి

రాష్ట్ర అధ్యక్షుడు ఊర ఐలుమల్లు



నవతెలంగాణ-పాలకుర్తి

ఆర్థికంగా చితికిపోయిన మంద హెచ్చు కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలని మంద హెచ్చు కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఊర ఐలు మల్లు ప్రభుత్వాన్ని కోరారు, తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో గంగాదేవి మందహెచ్చు కళాకారుల సంఘం ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలో గల సోమేశ్వర ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన మందహెచ్చుల కళాకారుల మహెూత్సవ కార్యక్రమానికి ఊర ఐలు మల్లు పాల్గొని మాట్లాడారు. మంద హెచ్చు కళాకారులను గుర్తించి అన్ని విధాల ఆదుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో 11 కళా బృందాలకు చెందిన 120 మంది కళాకారులు పాల్గొని తమ ఆటపాటలతో పలువురిని అలరింపజేశారు. అనంతరం పాలకుర్తి పట్టణ పెద్దగొల్ల సలేంద్ర సోమన్న కళాకారులను సర్టిఫికెట్లు, మేమేంటోలు అందజేసి, శాలువాలతో సన్మానించారు, సలేంద్ర సోమన్నను మందహెచ్చుల కళాకారులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మందహెచ్చుకళాకారులు ఊర పెద్ద ఐలుమల్లు, ఊర సోమల్లు, కిన్నెర పరుశరాములు, ఊర సంపత్, ఊర మత్స్యగిరి, కడెం యాకూబ్ పాషా, కిన్నెర యాకయ్య, కడెం యాకన్న, ఊర యాకమల్లు, కడెం రామ్మూర్తి, ఊర కొండలు, కడెం రాములు, కడెం కుమార్, కిన్నెర యాకమల్లు, ఊర గట్టుమల్లు, కిన్నెర మహేందర్, ఊర పెద్ద మచ్చగిరి కడెం వెంకటనర్సు తదితరులు పాల్గొన్నారు.